ఈనాడు
అమరావతి

గురువారం 31 ఆగస్టు 2017 | 20 పేజీలు

జెట్ సిటీ బృహత్తర ప్రణాళిక

సిద్ధం..!

- వెయ్యి పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు
- 15వేల నివాస గృహాల నిర్మాణం
- రూ.3వేల కోట్ల పెట్టుబడితో ఆర్థిక నగరం
- 22 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు


ఈనాడు, అమరావతి

దేశంలో తొలిసారిగా వినూత్న పద్ధతిలో ఏర్పాటు చేస్తున్న జక్కంపూడి ఆర్థిక నగరానికి బృహత్తర ప్రణాళిక సిద్ధమైంది. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి నివేదించనున్నారు. ఆయన ఆమోదంతో త్వరలో పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) ఏర్పాటు చేయనున్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, (మిగతా 19లో)

పచ్చందాల బెజవాడ

- రాజీవ్ గాంధీ పార్కు, నదీముఖ ద్వారాలు ఇక ఆహ్లాదభరితం
- అయిదు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- ట్రాన్స్‌కో ఉపకేంద్రం, కార్పొరేషన్ తరలింపు
- గ్రీన్ కారిడార్లకు ఏడీసీ ప్రణాళికలు

19లో



ఇదిగో మన ప్రతిష్ఠ



'అర్జున అవార్డు' అందుకుని అమరావతి రాజధాని ప్రాంతానికి వచ్చిన విలువిద్య క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖను బుధవారం గన్నవరం విమానాశ్రయంలో పలువురు స్వాగతించారు. ఈ సందర్భంగా అవార్డును చూపిస్తున్న సురేఖ


..9లో

సొంతగూటికి ఆదరవు

- ఇందిరమ్మ లబ్ధిదారులకు అదనపు సాయం
- ఒక్కో ఇంటికి రూ.25 వేల చొప్పున మంజూరు

న్యూస్‌టుడే-మచిలీపట్నం

అందరికీ పక్కా ఇళ్లు ఉండాలన్న ఆలోచనతో ప్రభుత్వాలు పేద వర్గాల కోసం గృహనిర్మాణ పథకాలను అమలు చేస్తున్నాయి. వాస్తవంగా ప్రభుత్వం ఇచ్చే నిధులతో గృహనిర్మాణం పూర్తికాదు. కాస్తో కూస్తో స్థోమత ఉన్న వారు నిర్మాణాలను పూర్తి చేసుకుంటున్నా... ఏమాత్రం ఆర్థిక ఆసరాలేని వారు తమకు మంజూరైన గృహాలను మధ్యలోనే ఆపేయాల్సి వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూడు విడతలుగా పేదవర్గాలకు ఇందిరమ్మ గృహాల పేరిట ఇళ్లను మంజూరు చేశారు. వాటిలో కొన్ని పూర్తవగా మరికొన్ని వివిధ దశల్లో నిలిచిపోయాయి. రాష్ట్ర విభజన నేపథ్యంలో బిల్లులు మంజూరు కావడంలో ఆలస్యం కారణంగా కొన్ని ఇళ్లు ఆగిపోయాయి. కాలం గడిచిపోయిన పరిస్థితుల్లో అప్పటి యూనిట్ విలువతో పూర్తి స్థాయిలో గృహనిర్మాణం సాధ్యం కాకపోవడం వల్ల (మిగతా 19లో)



రేపటి నుంచి హెల్మెట్ తప్పనిసరి

13లో

ప్రదర్శన, సభకు అనుమతి కోరుతూ ఎన్జీవోల వినతి



పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎన్జీవో నాయకులు పి.అశోక్‌బాబు, ఎ.విద్యాసాగర్ తదితరులు

సూర్యారావుపేట (విజయవాడ): కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో చేపట్టే సీపీఎస్ ఉద్యోగుల ప్రదర్శన, బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలని ఏపీ ఎన్జీవో నాయకులు పి.అశోక్‌బాబు, ఎ. విద్యాసాగర్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పోలీస్ కమిషనర్ పి.గౌతంసవాంగ్‌ను కోరారు. బుధవారం ఏపీ ఎన్జీవో నాయకులు సీపీ గౌతంసవాంగ్‌ను కలుసుకుని ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ 2004 సెప్టెంబరు నుంచి విధుల్లో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానం పరిధిలోకి తీసుకువచ్చారన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఉద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబరు ఒకటో తేదీన 13 జిల్లాలకు చెందిన సీపీఎస్ ఉదోయగులు విజయవాడలో భారీ ప్రదర్శన, బహిరంగసభ నిర్వహిస్తారన్నారు. 1న కళాక్షేత్రం నుంచి సుమారు 5వేల మంది ఉద్యోగులతో శాంతియుతంగా ప్రదర్శనను బిషప్ హజరయ్య పాఠశాల వరకు నిర్వహిస్తామని ఆ తరువాత అక్కడ బహిరంగసభ జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ప్రదర్శన నిర్వహించుకోవాలని సూచించారన్నారు. సీపీని కలసిన వారిలో ఎన్జీవో నేతలు ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి, డి.రమణ, ఉల్లి కృష్ణ, బి.ఆశీర్వాదం, ఎండీ ఇక్బాల్, పి.రమేష్, సిఎం.దాస్, షేక్‌కాజ, రహ్మతుల్లా, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు

గాంధీనగర్ ఉద్యానవన శాఖ అధికారిగా ఉద్యానవన రైతులకు, ఎన్జీవో నేతగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్.లూక్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు అన్నారు. ఉద్యానవన శాఖ ప్రధాన కార్యాలయంలో పరిపాలనా అధికారిగా విధులు నిర్వహిస్తూ ఎన్జీవో అసోసియేషన్ అమ



లూక్‌ని సత్కరిస్తున్న అశోక్‌బాబు, ఎన్జీఓ నాయకులు

రావతి యూనిట్ అధ్యక్షుడు లూక్ పదవీ విరమణ అభినందన సభ బుధవారం ఎన్జీవో హోమ్‌లో జరిగింది. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో 1986లో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన అంచెలంచెలుగా పరిపాలనా అధికారిగా అంకిత భావంతో అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు సంఘం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించడంలో లూక్ ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం లూక్‌ను సచివాలయం, హెడీవో కార్యాలయాల ఉద్యోగులు, వివిధ జిల్లాల ఎన్జీఓ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. చంద్రశేకరరెడ్డి, కార్యదర్శి ఐ.వి.రావు, వీరేంద్రబాబు, రమణ, ఎ.విద్యాసాగర్, ఉల్లి కృష్ణ, బి.ఆశీర్వాదం, ఎం.డి.ఇక్బాల్, కోనేరు రవి, రత్నకుమారి, రాజ్యలక్ష్మీ, సరిత, రామకృష్ణారెడ్డి, రవిశంకర్ తదితరులున్నారు.

స్వచ్ఛ కృష్ణమ్మ!

వినాయకచవితి వచ్చిందంటే వందలాది విగ్రహాలను భక్తులు వీధుల్లో ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలు వినియోగించి తయారు చేసిన విగ్రహాలను కృష్ణా నదిలో ఎక్కడపడితే అక్కడ నిమజ్జనం చేసేవారు. ఫలితంగా లక్షలాది ప్రజలు సేవించే నది నీరు కలుషితమవుతోంది. అందుకే జలవనరులు, పోలీసు శాఖల అధికారులు కాలుష్యానికి అడ్డుకట్ట వేశారు. నది కలుషితం కాకుండా చర్యలు చేపట్టారు. విగ్రహాలను ఎక్కడపడితే అక్కడ నిమజ్జనం చేయకుండా నిషేధం విధించారు. ప్రకాశం బ్యారేజీ దిగువనే నిమజ్జనం చేయాలని నిర్ణయించారు.



బ్యారేజీ దిగువనే వినాయక విగ్రహాల నిమజ్జనం

నదీ కాలుష్యానికి అడ్డుకట్ట

జలవనరులు, పోలీసు శాఖల నిర్ణయం

పర్యావరణ ప్రేమికుల హర్షం

భవానీపురం, న్యూస్‌టుడే

విజయవాడ నగర పరిధిలో అధికారికంగా 1700 విగ్రహాలు ఏర్పాటైనట్లు లెక్కలు చెబుతున్నాయి. నగరం చుట్టుపక్కల గ్రామాలను కలుపుకుని వాటి సంఖ్య రెండు వేలు దాటే అవకాశం ఉంది. ఒక్కో విగ్రహం 200 కేజీల పైనే బరువు ఉంటుంది. వాటి తయారీకి ఎక్కువ భాగం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌నే వినియోగిస్తారు. మిగతా కొబ్బరి పీచు, చెక్కలు, ఇనుము తదితరాలను ఉపయోగిస్తారు. పూజల అనంతరం విగ్రహాలను నదిలో నిమజ్జనం చేయడం ద్వారా వ్యర్థాలన్నీ నదిలోనే కలిసిపోయేవి. సాధారణంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ నీటిలో కలవటానికి సమయం పడుతుంది. అందులో అనేక రసాయనాలు మిళితమై ఉంటాయి. బొమ్మలకు వివిధ రకాల రంగులు కూడా వేస్తుంటారు. అందులో మెర్క్యూరీ, క్రోమియం, సీసం వంటివి ఉంటాయి. వాటి వలన నీటి కాలుష్యం ఏర్పడుతోంది. అటువంటి నీరు తాగడం వల్ల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది.

తీరం పొడవునా...

గతంలో దుర్గాఘాట్‌లో చిన్న విగ్రహాలు, పున్నమి, భవానీ ఘాట్‌ల వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేసేవారు. ప్రస్తుతం అటువంటి చర్యలకు స్వస్తి పలికారు. బ్యారేజీ వద్ద నుంచి ఇబ్రహీంపట్నం వరకు 16 కి.మీ. మేర నిమజ్జనాలను జలవనరుల శాఖ అధికారులు నిషేధించారు. పోలీసులు కూడా బందోబస్తుగా ఉంటున్నారు. ఊరేగింపు వాహనాలను బ్యారేజీ వద్దకు పంపిస్తున్నారు. తీరం వెంబడి హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం వద్ద నుంచి కూడా విగ్రహాలు బ్యారేజీ వద్దకు తీసుకువస్తున్నారు.



తాగునీరుగా...

బ్యారేజీ నుంచి కృష్ణా జిల్లాలోని అనేక గ్రామాలకు సాగు, తాగునీరు సరఫరా అవుతుంది. విజయవాడ, గుంటూరు నగరాల్లోని లక్షలాది మంది ప్రజలు తాగునీరుగా సేవిస్తున్నారు. ఆ నీటిని తాగడం వల్ల అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నందున అధికారులు కఠిన నిర్ణయం తీసుకున్నారు. అధికారుల నిర్ణయం పట్ల పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లుగా నిమజ్జనాలను బ్యారేజీ దిగువనే చేస్తున్నా.. చాలా విగ్రహాలు ఎక్కడపడితే అక్కడ నిమజ్జనం చేసేవారు. ప్రస్తుతం పందిళ్ల వద్ద విగ్రహాలు బయలుదేరినప్పటి నుంచి పోలీసులు నిఘా ఉంచుతున్నారు. అయితే...బ్యారేజీ దిగువన నీరు తక్కువగా ఉందని నిర్వాహకులు నిరుత్సాహానికి గురవుతున్నారు.



భవానీఘాట్ వద్దకు నిమజ్జనాలకు తీసుకుని వచ్చిన విగ్రహాలు (దాచిన చిత్రం)

గుంటూరు పరిధిలో...

గుంటూరు, తాడేపల్లి, సీతానగరం తదితర ప్రాంతాల్లో విగ్రహాలను కూడా కృష్ణా నదిలోనే కలిపేవారు. ప్రస్తుతం బ్యారేజీ దిగువ ప్రాంతమైన సీతానగరం ఆంజనేయస్వామి గుడి వద్ద ఉన్న స్నానఘాట్ వద్ద నిమజ్జనం చేస్తున్నారు. పోలీసులు బందోబస్తుగా ఉంటూ విగ్రహాలను ఒక్కొక్కటిగా పంపించి కార్యక్రమాన్ని ముగిస్తున్నారు. గుంటూరు ప్రాంతం నుంచి ఏటా నదిలో వెయ్యి వరకు విగ్రహాలు కలిపేవారు. ప్రస్తుతం వాటిని దిగువకు పంపుతున్నారు.

బాలింతలకు బసవతారకం కిట్

గుంటూరు వైద్యం: ప్రభుత్వాసుపత్రుల్లో జన్మనిచ్చే తల్లులకు సకల సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటోంది. ఈ క్రమంలో బిడ్డలకు జన్మనిచ్చిన తల్లులకు కిట్‌ను అందజేయబోతున్నారు. బాలింతలకు 'బసవతారకం' పేరుతో అందజేసే ఈ కిట్‌లో పలు రకాల వస్తువులు ఉంటాయి. అందులో శానిటరీ నాప్‌కిన్స్ ఏవిధంగా ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారికి అనువుగా ఉంటాయో తెలుసుకునేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు నీరద బుధవారం సర్వజనాసుపత్రికి వచ్చారు. పలువురు నర్సులతో చర్చించారు. ఒక నమూనాను తయారు చేయించుకుని తీసుకుని వెళ్లారు. పుట్టిన బిడ్డల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 'బేబి కిట్'ను అందజేస్తోంది. వైద్య సేవలు పొందిన అనంతరం తల్లీ బిడ్డలను వారి ఇళ్ల వద్ద వదిలేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో ప్రభుత్వం నుంచి సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం శిశువులకు అందజేసే కిట్ ద్వారా కనిపించిన ప్రయోజనాల్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం తాజాగా తల్లులకు కిట్‌ను అందజేయాలని నిర్ణయించారు. ఈ నూతన కార్యక్రమాన్ని వచ్చే నెలలో ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సుల కౌన్సెలింగ్‌లో 750 సీట్ల భర్తీ

జిల్లాపరిషత్తు(గుంటూరు): వ్యవసాయ విద్య పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న రెండో విడత కౌన్సెలింగ్‌లో 750 సీట్లు భర్తీ అయ్యాయని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కోర్సుల సమన్వయకర్త డాక్టరు సునీల్ కుమార్‌బాబు తెలిపారు. బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం ఫాం ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆంధ్రా, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాల పరిధిలోని విద్యార్థులు, స్థానికేతర విద్యార్థులు హాజరయ్యారు. ఇంకా 150 సీట్లు మాత్రమే మిగిలాయని సునీల్‌కుమార్ బాబు వెల్లడించారు.

తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణపై దుర్గగుడి ఈవో, కమిషనరుకు నోటీసులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గ గుడి తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయంలో దుర్గగుడి ఈఓ, దేవాదాయ శాఖ కమిషనర్‌లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇతర దేవాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించిన విధంగానే దుర్గగుడిలోనూ చేయాలన్న నిబంధనను స్థానిక అధికారులు పాటించలేదని దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో గత ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు(ఎన్ఎంఆర్)హైకోర్టును ఆశ్రయించారు. నాన్ మస్టర్ రోల్ కింద అరకొర వేతనాలపై పనిచేస్తున్న తమను అధికారులు పట్టించుకోకుండా అవుట్ సోర్సింగ్ పేరుతో అధిక జీతాలకు ఇతరులను నియమించడం అన్యాయమంటూ కోర్టుకెక్కారు. న్యాయస్థానం నుంచి వచ్చిన నోటీసుకు దేవస్థానం అధికారుల నుంచి సమాధానం రాకపోవడంతో ఈ నెల 31న నేరుగా హాజరై సమాధానం చెప్పాలని దేవస్థానం ఈఓ, దేవాదాయ శాఖ కమిషనర్‌లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై వివరణ ఇచ్చేందుకు ఉన్నతాధికారులు సమాయత్తం అవుతున్నారు.

ఒకటి నుంచి సబ్ జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటి నుంచి మూడు రోజుల పాటు నగరంలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ (అండర్-15) బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి నామిశెట్టి వెంకట్ తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు, క్రీడాధికారులు, శిక్షకులు పాల్గొంటారని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు, క్రీడాధికారులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభగల క్రీడాకారులను రాష్ట్ర సబ్ జూనియర్స్ జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 30 నుంచి నాలుగు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో నిర్వహించే జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వచ్చే నెల ఒకటో తేదీన జరిగే ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర క్రీడా శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, శాప్ ఇన్‌ఛార్జి ఎండీ కోమల్ కిషోర్, విశ్రాంత డీజీపీ ఎంవీకృష్ణారావు అతిథులుగా హాజరవుతారన్నారు. అదే విధంగా వచ్చే నెల 3వ తేదీన జరిగే ముగింపు సభకు ఎంపీ డాక్టర్ గోకరాజు గంగరాజు, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావులు అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు.

రెండో స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జట్లు

ముగిసిన దక్షిణ భారత సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు స్థానిక ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో నిర్వహించిన 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ బుధవారం సాయంత్రం ముగిసింది. మూడో రోజైన బుధవారం రెగు పురుషుల విభాగం ఫైనల్‌లో తమిళనాడు 21-19, 19-21, 21-13 స్కోర్ తేడాతో ఆంధ్రప్రదేశ్ జట్టుపై విజయం సాధించింది. మహిళల విభాగం ఫైనల్‌లో తెలంగాణ 21-14, 21-12 స్కోర్ తేడాతో గోవాపై గెలుపొందింది. పురుషుల డబుల్ ఈవెంట్‌లో తమిళనాడు 21-11, 21-11 స్కోర్ తేడాతో ఆంధ్రప్రదేశ్ జట్టుపై విజయం సాధించగా.. మహిళల విభాగం ఫైనల్‌లో తెలంగాణ 21-15, 21-14 స్కోర్ తేడాతో గోవా జట్టుపై విజయం సాధించాయి. ముగింపు కార్యక్రమానికి ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, శాప్ ఇన్‌ఛార్జి ఎండీ కోమల్ కిషోర్, రాష్ట్ర ప్రభుత్వ క్రీడాధికారి, రాష్ట్ర యోగా సమన్వయకర్త పి.రవీంద్ర అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు, రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి ఏవీ రాఘవేంద్రరావు, జిల్లా సెపక్ తక్రా సంఘం అధ్యక్షుడు పువ్వాడ బాలమురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.ఓబుల్‌రెడ్డి, కార్యదర్శి సింహాద్రి రమేష్, వీఎంసీ స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి శేఖర్, కార్పొరేటర్లు సీహెచ్‌సుజాత, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రపంచ పోలీసు, ఫైర్ గేమ్స్‌లో ఎనిమిది పతకాలు కైవసం చేసుకున్న ఎం.తులసీ చైతన్యను అతిథులు సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు.



రెగు పురుషుల రన్నరప్ ట్రోఫీ అందుకుంటున్న రాష్ట్ర క్రీడాకారులు

ముగిసిన అంతర్ పాఠశాలల రాష్ట్ర స్థాయి టీటీ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ఎలెవన్ స్పోర్ట్స్ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల టేబుల్ టెన్నిస్ పోటీలు బుధవారం ముగిశాయి. జూనియర్ బాలికల టీమ్ విభాగం ఫైనల్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్(విజయవాడ) జట్టు 3-2 గేమ్‌ల తేడాతో ఎన్‌ఎస్‌ఎం స్కూల్ జట్టుపై విజయం సాధించగా.. బాలుర ఫైనల్‌లో ఎన్‌ఎస్‌ఎం స్కూల్ 3-2 గేమ్‌ల తేడాతో నలంద విద్యానికేతన్ జట్టుపై విజయం సాధించింది. సీనియర్ బాలికల టీమ్ విభాగం ఫైనల్‌లో లిటిల్ ఉడ్(కాకినాడ) 3-1 తేడాతో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ (విజయవాడ)పై విజయం సాధించగా.. బాలుర విభాగం ఫైనల్‌లో నలంద విద్యానికేతన్ జట్టు 3-0 గేమ్‌ల తేడాతో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ (విజయవాడ) జట్టుపై విజయం సాధించింది. జూనియర్ బాలికల వ్యక్తిగత విభాగం ఫైనల్‌లో టి.హాసిని (సెయింట్ అగస్టీయన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల, అనంతపురం) 13-11, 11-5, 11-5 స్కోర్ తేడాతో ఎన్.దోహదవతి (ఢిల్లీ పబ్లిక్ స్కూల్, విజయవాడ)పై విజయం సాధించగా.. బాలుర విభాగం ఫైనల్‌లో ఎస్‌వీఎన్ కృష్ణ (అక్షర ఇంటర్నేషనల్ స్కూల్, అనంతపురం) 11-6, 8-11, 11-4, 11-7 స్కోర్ తేడాతో బి.ప్రణవ్(ఢిల్లీ పబ్లిక్ స్కూల్, విజయవాడ)పై విజయం సాధించాడు. సీనియర్ బాలికల ఫైనల్‌లో ఆర్.కాజోల్ (ఎంఎస్ఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల, విజయవాడ) 11-5, 9-11, 9-11, 11-7, 11-3 స్కోర్ తేడాతో నజీరాబీ నూర్ బాషా (ఎంఎస్ఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల, విజయవాడ)పై విజయం సాధించగా.. బాలుర విభాగం ఫైనల్‌లో కుష్ జైన్ (నలంద విద్యానికేతన్, విజయవాడ) 12-10, 5-11, 11-4, 11-7 స్కోర్ తేడాతో బీవీఎం రోహిత్ (డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్, విజయవాడ)పై విజయం సాధించారు. బుధవారం రాత్రి జరిగిన ముగింపు సభకు రాష్ట్ర టేబుల్ టెన్నిస్ సంఘం కార్యదర్శి ఎస్ఎం సుల్తాన్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు.



విజేతలతో అతిథులు ఎస్ఎం సుల్తాన్, సూర్యారావు, వీఆర్ ముక్కామల, కె.బలరామ్, శిక్షకులు

ఎన్నాళ్లకెన్నాళ్లకో..!

■ ఆపరేషన్ ముస్కాన్‌తో బాధిత కుటుంబాల్లో చిరునవ్వులు

■ తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు

న్యూస్‌టుడే, విజయవాడ నేరవార్తలు

బిహార్ రాష్ట్రానికి చెందిన 13 ఏళ్ల బాలుడు.. ఊహ తెలియని వయస్సులో తప్పిపోయి విజయవాడకు చేరుకున్నాడు. ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీసులు అతడ్ని పట్టుకున్నారు. వేలిముద్రలతో ఆధార్ చిరునామా సంపాదించి తల్లిదండ్రులను పిలిపించి ఆ బాలుడ్ని అప్పగించారు. ఎన్నో ఏళ్లుగా కనిపించకుండా పోయిన కుమారుడు కనిపించటంతో ఆ తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు.

ఆపరేషన్ ముస్కాన్.. జులైలో విజయవాడ పోలీసులు నిర్వహించిన ఈ కార్యక్రమం వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపింది. ఏటా జులైలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి వీధుల్లో తిరిగే బాలలను పట్టుకుని వారి తల్లిదండ్రులను గుర్తించే కార్యక్రమమిది. ఈ ఏడాది రెండుసార్లు విజయవాడ కమిషనరేట్‌లో నిర్వహించగా మొత్తం 205 బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.



బాలబాలికలతో ముచ్చటిస్తున్న సీపీ గౌతం సవాంగ్

పట్టుబడిన మొత్తం బాలబాలికలు

తొలి విడత.. 151

- బాలురు 138
- బాలికలు 13
- రాష్ట్రానికి చెందినవారు 99
- ఇతర రాష్ట్రాల బాలబాలికలు 52
- వీరిలో విజయవాడకు చెందిన వారు 66

పట్టుబడిన మొత్తం బాలబాలికలు

రెండో విడత.. 54

- బాలురు 53
- బాలికలు 01
- రాష్ట్రానికి చెందినవారు 42
- ఇతర రాష్ట్రాల బాలబాలికలు 12



అంతటా సమస్య: అనాథ బాలలు, బాల కార్మిక వ్యవస్థ ఒక సామాజిక సమస్య. తల్లిదండ్రుల నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన వారు, ఊహ తెలియని వయస్సులో తప్పిపోయిన బాలబాలికలు సరైన పర్యవేక్షణ లేక నేరస్థులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా మారే ప్రమాదం ఉంది. దీంతో మత్తు పదార్థాలకు అలవాటు పడి చిన్న వయస్సులోనే అనారోగ్య బాధలు కొని తెచ్చుకొనే ప్రమాదం ఉంది. దీంతో భావిభారతాన్ని సంరక్షించాలన్న లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

చిత్తు కాగితాల సేకరణలో: ఇలా బయటకు వచ్చిన బాలలు చిత్తు కాగితాల సేకరణలో ఉండిపోతున్నారు. ఉదయం వేళల్లో రోడ్ల మీదుకు చేరి చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సామగ్రి సేకరించి వాటిని అమ్మి పొట్టపోసుకుంటున్నారు. రాత్రి వేళ రోడ్డు మీదనే పడుకుంటున్నారు. ఇలాంటి బాలలు ఒకోసారి దారి తప్పుతున్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి నేరస్థులుగా మారుతున్నారు. నెమ్మదిగా ఇది శాంతిభద్రతల సమస్యగా మారుతుండటంతో ఇలాంటి అనాథ బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

బెజవాడలో 205 మంది గుర్తింపు: విజయవాడ నగరంలో రెండు విడతలుగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించారు. దీనిలో మొదటి సారి 151, రెండో సారి 54 మందిని గుర్తించారు. వీరిలో మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన బాలలు కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు.

విజయవాడ బాలలే అధికం...: ఆపరేషన్ ముష్కాన్‌లో పోలీసులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు విస్మయం కలిగించే విషయాలు అవగతమయ్యాయి. మొదటి సారి నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్‌లో 151 మంది చిక్కారు. వీరిలో 66 మంది విజయవాడకు చెందిన బాల బాలికలే. వీరిని పోలీసులు గుర్తించి వారి వివరాలు తెలుసుకుంటే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడటంతో వీరు రోడ్ల మీదుకు చేరుతున్నట్లు గుర్తించారు. పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ బాలలతో మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్నారు. తల్లిదండ్రులను పిలిపించి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేశారు. పిల్లలను చదువుకునేందుకు పంపాలని రోడ్లమీదకు వదిలేస్తే అసాంఘికశక్తులుగా మారతాయని వారికి సూచించారు. మరలా ఇలాంటి పునరావృతం కాకుండా సున్నితంగా మందలించారు. తల్లిదండ్రులు గుర్తించని బాలబాలికలను అనాథశరణాలయాలకు తరలించి వారు చదువుకునే ఏర్పాట్లు చేశారు.

నగరంలో వందలాదిగా: విజయవాడ నగరం ప్రధాన రవాణా కేంద్రం కావటంతో నిత్యం పదుల సంఖ్యలో బాలలు విజయవాడకు చేరుతున్నారు. ఇటు వంటి వారిని గుర్తించేందుకు రైల్వేస్టేషన్లు, బస్టేషన్లలో చైల్డ్‌లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీరు నగరానికి వచ్చిన బాలలను గుర్తించి వారి స్వస్థలాలకు పంపుతుంటారు. చాలా మంది వీరి కంట పడకుండా నగరంలోకి వెళ్లిపోతున్నారు.

నేరాలకు పాల్పడుతున్న నలుగురు అరెస్టు

రూ.50వేల విలువైన చోరీ సొత్తు స్వాధీనం

మధురానగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో నేరాలకు పాల్పడుతున్న నలుగురు యువకులను సీసీఎస్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు దుర్గగుడిపైనే పలు చోట్ల నేరాలకు పాల్పడ్డారు. ఈ నలుగురు నిందితుల నుంచి రూ. 50వేల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

★ మధురానగర్ పప్పులమిల్లు సెంటరుకు చెందిన కలపాల బాబూరావు లారీక్లీనర్‌గా పని చేస్తూ దుర్గాపురంలోని ఒక ఇంటి నీటిమోటారును చోరీ చేసాడు. ఇతని వద్ద నుంచి మోటారును స్వాధీనం చేసుకున్నారు.

★ జక్కంపూడి వై. ఎస్. ఆర్. కాలనీకి చెందిన గణేష్ కూలిపనిచేస్తుంటాడు. దుర్గగుడిలో రద్దీగా ఉన్న సమయంలో ఒక వ్యక్తి మెడలోని బంగారుగొలుసును దొంగిలించాడు. ఇతని వద్ద నుంచి 8 గ్రాముల బంగారుగొలుసు ముక్కను స్వాధీనం చేసుకున్నారు.

★ వన్‌టౌన్ భీమనవారిపేటకు చెందిన ఎర్రా పూర్ణచంద్రరావు దుర్గగుడి చెప్పుల స్టాండ్‌లో పని చేస్తూ దుర్గగుడిలో ఒక పాపమెడలోని గొలుసును చోరీ చేసాడు. ఇతని వద్ద నుంచి 4 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

★ రాజమండ్రికి చెందిన పల్లె రాంబాబు కూలిపని చేస్తుంటాడు. దుర్గగుడి మహామండపం వద్ద కోలాటానికి వచ్చిన భక్తుల బ్యాగును దొంగిలించాడు. దానిలో రూ. 5వేల నగదు, సెల్‌ఫోన్ చోరీ చేసాడు. ఇతని వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

దొంగతనం కేసులో ఒకరికి ఏడాది జైలు

విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: దొంగతనం కేసులో నిందితునికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ విజయవాడ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ న్యాయస్థానం న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని బుధవారం తీర్పు చెప్పారు. 2002 ఫిబ్రవరి 09 రాత్రి పటమట కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ ఓ ఇంట్లో చొరబడిన ఒక వ్యక్తి ఇంటిలోని బంగారు ఆభరణాలు దొంగిలించి పరారయ్యాడు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల దర్యాప్తులో దొంగతనం చేసింది ప్రకాశం జిల్లా స్టువర్టుపురానికి చెందిన దాసరి భాస్కరరావు అలియాస్ బాచిగా గుర్తించి అతనిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకుని న్యాయస్థానంలో భాస్కరరావును హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితునిపై నేరారోపణ రుజువు కావడంతో ఏడాది జైలు శిక్ష ఖరారు చేశారు.

ప్రియురాలు.. ఓ చరవాణి.. ముగ్గురు దొంగలు

దారి దోపిడీలు చేస్తున్న యువకుల అరెస్టు

రూ. 43 వేల నగదు, చరవాణి స్వాధీనం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకుని..తల్లిదండ్రులకు పేరు, ప్రతిష్ఠలు తీసుకురావడంతోపాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాల్సిన ముగ్గురు యువకులు.. దొంగలుగా మారారు. దారి దోపిడీలు.. అందులోనూ ఏటీఎం కార్డులు దోచుకుని చంపేస్తామని బయపెట్టి నెంబర్లు తీసుకుని నగదు దోచేసుకున్నారు. ఆ నగదుతో చెడు వ్యసనాలు, ప్రియురాళ్లకు ఖరీదైన బహూమతులుగా ఇచ్చేవారు. అయితే దొంగతనం చేసిన చరవాణినిని కూడా వారు ఆమెకే ఇచ్చారు. అదే వారిని పోలీసులకు పట్టించింది. ఈ నిందితులు ముగ్గురు 19 సంవత్సరాలలోపు యువకులు కావడం పోలీసులను విస్మయాన్ని కలిగించింది. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిందితుల వివరాలను ఎస్పీ విజయరావు తెలిపారు.



నిందితుల వివరాలు చెబుతున్న అర్బన్ ఎస్పీ విజయరావు

గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంకు చెందిన రాయుడు వెంకట సుబ్బారావు ఈ నెల 14వ తేదీ రాత్రివేళ ద్విచక్రవాహనంపై నల్లపాడు రోడ్డులో వెళుతున్న క్రమంలో ఫోన్ రావడంతో వాహనాన్ని రోడ్డుపై ఆపాడు. ఫోన్ మాట్లాడుతున్న సమయంలో ఆయనను ముగ్గురు యువకులు చుట్టుముట్టి బెదిరించి నగదు, బంగారు వస్తువులు ఇవ్వాలన్నారు. నగదు లేదని చెప్పడంతో చితకబాది సోదా చేసి జేబులో ఉన్న నాలుగు ఏటీఎం కార్డులు ఎత్తుకెళ్లారు. దానితోపాటు సుబ్బారావు నుంచి తస్కరించిన చరవాణీకూడా తీసుకెళ్లారు.

మెడపై కత్తిపెట్టి..బెదిరిస్తూ... సుబ్బారావు ఈనెల 15వ తేదీ ఈ సంఘటనపై నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను ముగ్గురు యువకులు దాడి చేసి చరవాణి తస్కరించడంతోపాటు నగదు లేవని చెపితే ఏటీఎం కార్డులు తీసుకువెళ్లారని తెలిపారు. ముగ్గురిలో ఒకరు ఆ కార్డులను తీసుకొని ఏటీఎం కేంద్రానికి వెళ్లగా మిగిలిన ఇద్దరు తనను నల్లపాడురోడ్డు సమీపంలోని ఓ చెట్లపొదల్లోకు తీసుకువెళ్లి మెడపై కత్తిపెట్టి ఏటీఎం కార్డుల రహస్య నెంబర్ చెప్పాలని బెదిరించి చెప్పించారని ఆయన చెప్పారు. ఆ తర్వాత పోలీసులకు ఈ విషయం చెప్పవద్దని బెదిరించి పరారయ్యారని తెలిపాడు. ఈ ఘటనపై ఎస్పీ విజయరావు సీరియస్‌గా తీసుకొని కేసు త్వరగా ఛేదించాలని అధికారులను ఆదేశించారు. దక్షిణ విభాగ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రాంబాబు, అమీరాలు తమ బృందాలతో గాలింపులు చేపట్టారు.

ప్రియురాలికి బహూమానం.. తస్కరించిన ఏటీఎం కార్డుల నుంచి నగదు ఏమైనా తీసుకున్నారా అనే కోణంలో విచారించారు. దోపిడి జరిగిన రోజు రాత్రి మూడు విడతలుగా రూ. 24 వేలు, రూ. 25వేలు, రూ. 25 వేలు అలా మొత్తం రూ. 79,500 తీసుకున్నట్లు గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టిన క్రమంలో బాధితుడి నుంచి తస్కరించిన చరవాణి నెంబర్ ఆధారంగా విచారించారు. నిందితులు తెలివిగా ఆ చరవాణి తస్కరించిన వెంటనే అందులోని సిమ్ కార్డులను తీసేచి ప్రియురాలికి ఇచ్చారు. ఈ క్రమంలో ఆ చరవాణిలోని సిమ్‌కార్డులు తొలగించినా ఆ ఫోన్‌కు సంబంధించిన ఈఎంఐ నెంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి ఆ ఫోన్ నుంచి అధిక సంఖ్యలో కాల్స్‌రావడంపై దృష్టిసారించారు. ఆ నెంబర్ కలిగిన వ్యక్తికి ఫోన్ చేసి మీ చరవాణికి బహుమానం వచ్చింది తీసుకువెళ్లాలని ఓ ప్రాంతానికి పిలిచారు. అలా వచ్చిన వ్యక్తిని తనకు వస్తున్న ఫోన్ ఎవరిదని విచారిస్తే ఓ మహిళ నుంచి అని తేలింది. ఆ మహిళను విచారిస్తే తనకు ప్రియుడు బహుమానంగా ఇచ్చాడని తెలిపింది.

ఆమె సమాచారం మేరకే.. గుంటూరు నగరం శ్రీకృష్ణదేవరాయ నగర్‌కు చెందిన ఫైజుల్లా, ఎస్‌కె అన్వర్, అంగళకుర్తి పుల్లయ్యలుగా తేలింది. వీరిని పోలీసులు తమదైనశైలిలో విచారిస్తే నేరం తామే చేశామని ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు ఇంత చిన్నవయసులో ఇంత తెలివిగా నేరాలు చేయడంపై విస్మయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ ముగ్గురు నిందితులపై గతంలోను కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. వృద్ధుడిని బెదిరించి దోపిడీ చేసే సమయంలో ఉపయోగించిన ద్విచక్రవాహనంపై నల్లపాడు పరిధిలోనే తస్కరించి ఆ బైక్‌తో నేరాలు చేస్తున్నట్లు తేలిందన్నారు. సమావేశంలో ఏఎస్పీ సుబ్బరాయుడు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్సైలు రాంబాబు, అమీరాలు పాల్గొన్నారు.

ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పండించిన పెసరకు మద్దతు ధర దక్కడం లేదు. పండే వరకు ఒకలా, పంట చేతికొచ్చాక మరోలా ఎదురవుతున్న ఇబ్బందులతో రైతులు అల్లాడుతున్నారు. కనీస మద్దతు ధరకు కొనేవారు లేక ఆసరా కోసం ఎదురుచూస్తున్నారు. మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిన మార్క్‌ఫెడ్ మీన మేషాలు లెక్కిస్తోంది. చేతిలో చిల్లిగవ్వ లేక తక్కువ ధరకు అమ్ముకోవటానికి రైతులు సిద్ధపడుతున్నారు. అన్నదాతల అవసరాన్ని ఆసరా చేసుకుని దళారులు క్వింటాకు రూ.1400 వరకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. అదేమంటే తెలంగాణా జిల్లాల నుంచి తక్కువ ధరకే దొరుకుతున్నాయని చెబుతున్నారు.

మద్దతివ్వలేం!

ఆ ధరకు పెసలు కొనలేం

చేతులెత్తేసిన వ్యాపారులు

స్పందించని మార్క్‌ఫెడ్

మైలవరం, న్యూస్‌టుడే

ఈ ఏడాది జిల్లాలో పత్తికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు సాగు చేయాలని అధికారుల సూచనలతో కొంతమంది రైతులు అటుగా కదిలారు. పెసర, కంది పండించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 11,250 ఎకరాల్లో పెసర సాగు చేశారు. సుమారు 35 వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రభుత్వం ఇప్పటికే పెసలు క్వింటాకు రూ. 5575ల మద్దతు ధర ప్రకటించింది. జూన్‌లో సాగు చేసిన పంట గత రెండు వారాల నుంచి దిగుబడి వస్తోంది. దిగుబడి కూడా ఆశాజనకంగా ఉన్నాయి. రైతులు ఇప్పటికే చేలల్లో నూర్పిళ్లు ముగించి విక్రయాలకు సిద్ధమయ్యారు. ఎకరానికి సరాసరి 4 నుంచి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది.

కొనుగోలు ఊసేదీ?

వ్యవసాయశాఖ అంచనాల ప్రకారం సగానికి పైగా పెసర పంట నూర్పిళ్లు పూర్తయ్యాయి. రైతులు పెసరను ఆరబెట్టుకొని కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్నారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు ఊసెత్తడం లేదు. మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. వ్యాపారులైనా కొనుగోలు చేయకపోతారా అని రైతులు ఆశతో ఉంటే వ్యాపారుల మాటున దళారులు రంగం ప్రవేశం చేశారు. క్వింటా రూ.4 వేల నుంచి రూ.4200 చొప్పున కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. కానీ మద్దతు ధర రూ.5575 ఉంటే, తక్కువకు అమ్మితే క్వింటాకు సుమారు రూ.1400 వరకు నష్టపోతారు. ఆ వ్యత్యాసాన్ని చూసి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కనీసం రూ.5 వేలకైనా కొనాలని బతిమాలుతున్నారు. తమకు గిట్టుబాటు కాదని వ్యాపారులు తేల్చి చెప్పేస్తున్నారు. చేతిలో చిల్లిగవ్వ కూడా లేని రైతులు కొందరు వచ్చిన కాడికి అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. మైలవరం మార్కెట్ యార్డులోనే సుమారు 400 క్వింటాళ్లకు పైగా పెసలు గడిచిన 15 రోజులుగా వానకు తడుస్తున్నాయి. వాటిని కాపాడుకోవటానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు.



మైలవరం మార్కెట్ యార్డులో తడిచిన పెసల్ని చూపుతున్న రైతులు

ఎటూ తేల్చని సమావేశం

మైలవరం యార్డులో పెసర రైతుల ఆవేదనను ఈ నెల 27న మంత్రి దేవినేని విన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ నెల 29న జిల్లాలో ట్రేడర్లు, వ్యవసాయ, మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్‌ను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో సమావేశం నిర్వహించినా ఫలితం లేకుండా పోయింది. సమావేశానికి హాజరైన ట్రేడర్లు మద్దతు ధరకు కొనుగోలు చేయలేమని చేతులెత్తేశారు. తెలంగాణాలోని కోదాడ, సూర్యాపేట తదితర ప్రాంతాల్లో తమకు రూ.4200లకే క్వింటా లభిస్తోందని వివరించినట్లు మార్కెటింగ్ అధికారులు చెబుతున్నారు. గతేడాది తాము పెద్ద ఎత్తున కొనుగోలు చేసిన పెసలు ఇంకా భవానీపురం గోదాముల్లో ఉన్నాయని మార్క్‌ఫెడ్ అధికారులు సైతం కొనేందుకు ముందుకు రాలేదు. అక్టోబరు మొదటి వారం నుంచి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటానికి సిద్ధమని మార్క్‌ఫెడ్ అధికారులు తెలిపినట్లు మైలవరం ఏఎంసీ కార్యదర్శి మాధవరావు పేర్కొన్నారు. అప్పటి వరకు యార్డుల్లో పెసల్ని నిల్వ చేసుకునే అవకాశం ఇస్తామని చెప్పారు.

కొని నిల్వ చేసుకోండి

కొనుగోలు గురించి మార్కెటింగ్ అధికారులు బుధవారం రైతులకు వివరించారు. ఎటూ పాలుపోని రైతులు మాట్లాడుతూ తమ వద్ద ఉన్న పెసల్ని కాటాలు వేసుకుని యార్డులో ప్రభుత్వమే నిల్వ చేయాలని కోరారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం ప్రారంభించాక నగదు చెల్లించినా తమకు అంగీకారమేనని తెలిపారు. లేదంటే బయట వ్యాపారులకు అమ్ముకుంటే క్వింటాకు రూ.1400 వరకు నష్టపోతామని చంద్రగూడేనికి చెందిన రైతులు వాపోయారు. పైగా గత పది రోజులుగా పడుతున్న వర్షాలతో పెసలు తడుస్తున్నాయని, నాణ్యత పేరుతో తిరస్కరిస్తే తీవ్రంగా నష్టపోతామని లబోదిబోమంటున్నారు.

28 ఆటోలు స్వాధీనం

మధురానగర్ (విజయవాడ): నగరంలో నిబంధనలను ఉల్లంఘించి అధికలోడుతో వెళుతున్న ఆటోలపై నగర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలను ఉల్లంఘించిన 28 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. 127 మంది ఆటోడ్రైవర్లకు ఇ-చలానాలు, 171 మంది ఆటోడ్రైవర్లకు ఈ-నోటీసులు జారీ చేశారు.

సహకార కేంద్ర బ్యాంకుల్లో మైక్రో ఏటీఎంలు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు రాష్ట్రంలోనే తొలిసారిగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో మైక్రో ఏటీఎంలను ప్రారంభిస్తున్నట్లు ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మహాత్మా గాంధీ రోడ్డులోని కేడీసీసీ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ రఘుపతి, ఆప్కాబ్ ఎండీ తులసీ ప్రసాద్‌లతో కలసి జిల్లాలోని 50 సహకార సంఘాలకు మైక్రో ఏటీఎంలను పంపిణీ చేశారు. వీటితో పాటు జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు సరఫరా చేస్తామని వివరించారు. మైక్రో ఏటీఎం ద్వారా రోజుకు రూ.50వేల వరకు నగదు పంపిణీకి అవకాశం ఉందని ఒక్కో ఖాతాకు రూ.5వేలు పరిమితి విధించినట్లు తెలిపారు. నాబార్డ్ జీఎం రఘుపతి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సౌకర్యం మెరుగుపరిచే కార్యక్రమంలో భాగంగా మైక్రో ఏటీఎంలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ నగదు రహిత లావాదేవీలు జరిపేందుకు కృషి చేయాలని కోరారు. ఆప్కాబ్ ఎండీ తులసీప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జిల్లా మైక్రో ఏటీఎంలు వాడకంలో కృష్ణా జిల్లా ముందుందని తెలిపారు. కార్యక్రమంలో ఆప్కాబ్ జీఎం వి. భానుప్రసాద్, కృష్ణా జిల్లా సహకారబ్యాంకు డీజీఎం ఎన్.రంగబాబు, ఏజీఎం ప్రభ తదితరులున్నారు.



సిబ్బందికి మైక్రో ఏటీఎంలు అందిస్తున్న ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, చిత్రంలో నాబార్డ్ జీఎం రఘుపతి, ఆప్కాబ్ ఎండీ తులసీప్రసాద్ తదితరులు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 92, రిటైల్ ధర - 107, చికెన్ విత్ స్కిన్ -150, చికెన్ స్కిన్‌లెస్ - 177 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 99, 107, 118 చికెన్ విత్ స్కిన్- 190, చికెన్ స్కిన్‌లెస్- 200

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

పరిశ్రమల నిర్వాహకులకు ప్రోత్సాహం

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నిర్వహించే వారికి ప్రభుత్వం ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటుందని ఎంఎస్‌ఎంఈ సంయుక్త సంచాలకులు ఎస్వీ గిరిధరరావు అన్నారు. బుధవారం ఎంజీ రోడ్డులోని ఫార్చ్యూన్ మురళీపార్కులో సీఐఐ ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పెట్టుబడుదారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పుకునే వారికి కల్పిస్తున్న రాయతీలు గురించి వివరించారు. అనుమతులు కోసం వివిధ కార్యాలయాలు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రభుత్వం సింగిల్ విండో విధానం ప్రవేశపెట్టిందన్నారు. సిడ్బీ డీజీఎం రవీంద్రన్ ఎ లక్ష్మణన్ మాట్లాడుతూ సిడ్బీ పథకాలు, స్టార్టప్ మిత్ర గురించి వివరించారు. సీఐఐ ఏపీ ఛైర్మన్ జేఎస్ఆర్‌కే ప్రసాద్ కన్వీనర్ వైవీ కృష్ణమోహన్, వెంకట్ వల్లభనేని తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎస్ఎంఈ సంయుక్త సంచాలకులు ఎస్వీ గిరిధరరావు

గన్నవరం

అభిరుచి ఉంటే ఆంగ్లం తేలిక

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : అభిరుచి పెంచుకుంటే ఆంగ్లం నేర్చుకోవడం తేలికేనని ఎంఈవో కె.యస్.జాన్సన్ అన్నారు. బుధవారం జంక్షన్ విశ్వకవి హైస్కూలులో విద్యార్థులు నిర్వహించిన ఆంగ్లప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఆంగ్ల వ్యాకరణం, విశేష లక్షణాలు, చమత్కారాలు వంటి వాటిని చిత్రాల రూపంలోనూ, మౌఖికంగా విద్యార్థులు ప్రదర్శించారు. అభ్యాసంతో ఆంగ్లంలో మంచినైపుణ్యం సాధించడం సులువేనని ఎంఈవో వివరించారు. ప్రదర్శనలో నైపుణ్యం చూపిన వారికి ఆయన చేతుల మీదుగా బహుమతులందించారు. కరస్పాండెంటు ముఖర్జీ, ప్రిన్సిపాల్ అనిత తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

గన్నవరంలో సినిమాలు
శ్రీవెంకటేశ్వర - వివేకం
శాంతి - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

గన్నవరం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 30వ తేదీ వరకు నమోదు చేసుకున్న వారికి 31న గ్యాస్ సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునే వారు 96660 23456కు ఫోన్ చేయాలి.

ఉపాధితో పేదలకు మేలు


మాట్లాడుతున్న సర్పంచి కోటేశ్వరరావు

సూరంపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కుటుంబ పురోభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూరంపల్లి సర్పంచి దేవరపల్లి కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని సూరంపల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక నివేదిక సభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన పనులు, వివరాలను ప్రకటించారు. కూలీలకు కలిగిన ప్రయోజనం, నష్టాలను సభముందుంచారు. కార్యక్రమంలో ఉపాధి సహాయ పథకం అధికారి జి.వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి నామేశ్వరరావు, సామాజిక తనిఖీ అధికారి సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ


ప్రతిభ చూపిన విద్యార్థులతో యాజమాన్యం

గన్నవరం, న్యూస్‌టుడే : తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా నిడమానూరులోని దిల్లీ పబ్లిక్ పాఠశాలలో సీబీఎస్ఈ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయిలో పలు పోటీలు నిర్వహించారు. ఇందులో గన్నవరం సెయింట్‌జాన్స్ పాఠశాల విద్యార్థులు రాణించినట్లు ప్రిన్సిపాల్ బాలశౌరి తెలిపారు. బుధవారం ఆయన ఆయా వివరాలు తెలిపారు. జూనియర్స్ వక్తృత్వ పోటీల్లో 7వ తరగతి విద్యార్థినులు సీహెచ్.హన్సికా, బి.హస్విత, వ్యాసరచనలో ఆర్.శ్రీజ, ఎన్.విష్ణుప్రియ, సీనియర్స్ విభాగంలో వక్తృత్వ పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు ఎస్.కృష్ణ హాసన్, మంజుభాషిత ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందారు. వ్యాసరచనలో 10వ తరగతి విద్యార్థిని వి.చరీష్మ ద్వితీయ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. విజేతలను బుధవారం ప్రిన్సిపాల్ బాలశౌరి, వైస్ ప్రిన్సిపాల్ జేసురాజు, జిమ్మీ కురియాకోస్ అభినందించారు.

జిల్లా సైనిక సంక్షేమ అధికారుల సమావేశం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ సంచాలకుడు కమెడోర్ ఎంవీఎస్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల సైనిక సంక్షేమ అధికారుల సమావేశం నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారులంతా తమతమ జిల్లాకు సంబంధించిన మాజీ సైనికులు, వారి వితంతువుల వివరాలు, వారి కార్యాలయాల ద్వారా వారికి అందజేస్తున్న సహాయ సహకారాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో కమెడోర్ ఎవీఎస్‌కుమార్ మాజీ సైనికులు, వారి వితంతువులకు ప్రస్తుతం అమలులో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సదుపాయాలు, వాటి అమలు తీరు పూర్తి స్థాయిలో సమీక్షించారు. ప్రత్యేక నిధి(స్పెషల్ ఫండ్) నుంచి మాజీ సైనికులు, వారి వితంతువులకు అందించే రాయితీలకు సంబంధించి కొంత వెసులుబాటు కల్పించి త్వరితగతిన అందించేందుకు తగు సూచనలు చేశారు.

వీధులను ముం'చెత్త'గా..!

ఫోకస్

- పల్లెల్లో అపరిశుభ్రత
- 'స్వచ్ఛ' స్ఫూర్తికి విఘాతం
- అంటువ్యాధులు ప్రబలేందుకు ఆస్కారం


వీరవల్లిలో ఏ వీధిలో నైనా ఇదే పరిస్థితి


ఉమామహేశ్వరపురంలో..


ఎ.సీతారాంపురంలో ఏలూరు కాల్వ చెంతనే చెత్త

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : గన్నవరం నియోజకవర్గ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా చెత్త, వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి, తరలించడంలో పంచాయతీ యంత్రాంగం అలసత్వం ప్రదర్శిస్తోంది. ఇప్పటికీ అనేక గ్రామాల్లో డంపింగ్‌యార్డులు లేకపోవడం, ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలు మంజూరైన చోట ఇంకా అందుబాటులోకి తేకపోవడం స్వచ్ఛభారత్ స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలుగుతోంది. పలు గ్రామాల్లో వీధుల వెంబడి ఏర్పాటు చేసిన చెత్త కుండీలను సైతం నిరుపయోగంగా మార్చేశారు. బాపులపాడు మండలం వీరవల్లి, రేమల్లె, అంపాపురం వంటి గ్రామాల్లో అంతర్గత రహదారుల వెంబడి ఏర్పాటు చేసిన చెత్తకుండీలు నేలవాలిపోయాయి. వ్యర్థాలు మొత్తం రహదారుల పైకి చేరి రోజుల తరబడి పేరుకుపోతోంది. గన్నవరం, ఉంగుటూరు, విజయవాడ గ్రామీణ మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారులు, జనరద్దీ అధికంగా ఉండే చోటనే అనధికార డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడంతో అడుగడుగునా అపరిశుభ్రత తాండవిస్తోంది. వీటి కారణంగా పందులు, కుక్కలు, దోమలు, ఈగల స్వైరవిహారం పెరిగి అంటువ్యాధులు ప్రబలేందుకు ఆస్కారం కల్గుతుంది. ప్రభుత్వం వర్షాకాలం ముందు చేపట్టే ప్రత్యేక కార్యాచరణ సమయంలో తప్పితే అధికారులు, ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్యంపై పెద్దగా శ్రద్ధ వహించకపోవడం సమస్య తీవ్రతకు కారణంగా కనిపిస్తోంది. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన సమీక్షలో పారిశుద్ధ్యమే ప్రధానాంశమైంది. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. యంత్రాంగం కదులుతుందేమో చూడాలి.

విద్యతోనే అభ్యున్నతి సాధ్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీ

గన్నవరం, న్యూస్‌టుడే : సామాజిక, రాజకీయం, ఆర్థికంగా వెనుకపడిన వడ్డెర వర్గీయుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ అన్నారు. బుధవారం మండలంలోని కేసరపల్లిలో బుధవారం వడ్డెర సంఘం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఏ వర్గమైనా విద్యతోనే అభ్యున్నతి సాధ్యమౌతుందని అన్నారు. వడ్డెరుల జీవన ప్రమాణాల మెరుగునకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కేసరపల్లిలో చెరువు అభివృద్ధి కోసం నివాసాలు కోల్పోయిన వారికి నివేశ స్థలకేటాయింపులో స్పష్టమైన హామీ ఇచ్చామన్నారు. సంఘం నాయకులు బండారు సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశంలో వడ్డెరలు ఎస్సీ, ఎస్టీ జాబితాలో ఉండగా.. ఏపీలో బీసీలుగా ఉన్నారని చెప్పారు. ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ అవసరమని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు, ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, ఎంపీపీ పర్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, సర్పంచి కాలగడ్డ శివనాగరాజకుమారి, సంఘం అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు, జిల్లా యువత అధ్యక్షులు నందనరావు పాల్గొని ప్రసంగించారు.

రైతులకు కొత్త రుణాలు ఇవ్వండి


మాట్లాడుతున్న కేశవరావు

గన్నవరం, న్యూస్‌టుడే : రైతుల రుణాలన్నీ వెంటనే మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు ఇవ్వటానికి బ్యాంకర్లను ఆదేశించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.కేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ బొమ్మ కూడలిలో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవటంతో అప్పులపాలవుతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా 160 సంఘాలు ఏకతాటిపైకి వచ్చి సమస్యలపై పోరాటానికి సన్నద్ధ అవుతున్నట్లు చెప్పారు. అందుకు రైతులు బాసటగా నిలవాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వై.నరసింహారావు మాట్లాడుతూ.. అన్నదాత ఆవేదనను ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలని కోరారు. గతేడాది క్వింటా రూ.10 వేలు అమ్మిన మినుము.. ఇప్పుడు రూ.5వేలు మాత్రమే ధర పలుకుతుందని అన్నారు. ఇప్పటికైనా రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణస్వామి తదితరులు ప్రసంగించారు.

నిధుల మంజూరు హర్షణీయం

నున్న(విజయవాడ (గ్రామీణ), న్యూస్‌టుడే : రహదారుల విస్తరణకు రూ.2కోట్లు నిధులు మంజూరయ్యాయని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పోలారెడ్డి సాంబిరెడ్డి, వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నున్న పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నున్న-గుణదల రహదారి ఎన్నో ఏళ్లుగా గతుకుల మయంగా ఉందన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వాలకు అనేకసార్లు మొరపెట్టినా స్పందించలేదన్నారు. ఎమ్మెల్యే వంశీమోహన్ స్పందించి నిధుల విడుదలకు కృషిచేశారని చెప్పారు. నున్న ఎన్టీపీఎస్ నుంచి గుణదల వరకు రహదారి విస్తరణ, నిర్మాణానికి రూ.2కోట్లు వచ్చాయన్నారు. దీనిపై వారు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు కలకోటి శ్రీనివాసరెడ్డి, శివరామరెడ్డి, బీహెచ్.శ్రీనివాసరెడ్డి, మాధవరావు, కొండేటి రాంబాబు, మాదు శివప్రసాద్, కె.నాగరాజు, సుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం

సమస్యలపై స్పందించండి

నున్న(విజయవాడ గ్రామీణ): నున్న గ్రామంలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని తెదేపా జన్మభూమి కమిటీ సభ్యుడు దండు సుబ్రహ్మణ్యంరాజు పంచాయితీ కార్యదర్శి కోటా సురేష్‌బాబును కోరారు. మురుగునీటి పారుదల, విద్యుత్తు దీపాలు, మోటార్ల మరమ్మతు పనులు చేయించాలని పేర్కొన్నారు. పోలవరం కుడి కాల్వ నుంచి నున్న చెరువుకు పైపులైన్ వేసే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

కాలువ కాదు.. రహదారే..!

నేటిచిత్రం



డెల్టా చక్కెర కర్మాగారం సమీపంలో కాల్వను తలపిస్తున్న రహదారి అంచు చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి వెంబడి కొత్తగా కాల్వ ఏర్పడింది. ఇదేమిటి అత్యంత కీలకమైన ఈ మార్గం పక్కన కాల్వ ఏమిటని ఆశ్చర్యంగా ఉందా.. గుత్తేదారు, జాతీయ రహదారుల సంస్థ అధికారుల నిర్వాహక ఫలితమే ఈ కాల్వ పుట్టుకొచ్చింది. విజయవాడ-గుండుగొలను సెక్షను పరిధిలో 16వ జాతీయ రహదారిని విస్తరించే క్రమంలో గుత్త సంస్థ రహదారికిరువైపులా తవ్వకాలు జరిపి చేతులెత్తేసింది. దీంతో ప్రస్తుత వర్షాలకు ఇందులో నీరు చేరి కాల్వ మాదిరి కన్పిస్తోంది.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్ గ్రామీణం

మహిళా సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు



పార్టీ కండువా కప్పుతున్న కుమారస్వామి

గన్నవరం, న్యూస్‌టుడే : మహిళాభ్యున్నతి కోసమే ప్రధాని మోదీ అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చారని భాజపా జిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో భాజపా మండల మహిళా మోర్చ అధ్యక్షురాలుగా కోవాల రాణి, ప్రధాన కార్యదర్శిగా కూచిపూడి జ్యోతిని నియమిస్తూ బుధవారం ఆయన ఉత్తర్వులు అందజేశారు. వారికి పార్టీ కండువాలు కప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి నాదెండ్ల మోహన్, ఉంగుటూరు మండల అధ్యక్షుడు పామర్తి పవన్‌కుమార్, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కానూరు శేషుమాధవి, గన్నవరం మండల అధ్యక్షురాలు నువ్వుల పద్మ, నాయకులు రోహిణి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని తరహా అభివృద్ధి



రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీ

గన్నవరం, న్యూస్‌టుడే : నవ్యాంధ్ర రాజధాని అమరావతికి ఆనుకుని ఉన్న గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకెళుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ అన్నారు. గన్నవరంలోని జాతీయ రహదారి నుంచి సూరంపల్లి వరకు సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. గన్నవరంలో అన్ని ప్రధాన రహదారులను పునర్నిర్మాణం చేయటానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సీఆర్‌డీఏ పరిధిలోని చెరువులను ఆధునికీకరణ చేస్తున్నట్లు చెప్పారు. ఊర చెరువును సుందరీకరిస్తామన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు, ఆహ్లాదకరమైన పరిసరాలను అందిస్తామని పేర్కొన్నారు. ఎంపీపీ పట్రా కవిత, వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, తెదేపా మండల అధ్యక్షులు పటమట సురేష్, నాయకులు మోహనరంగా, సీమయ్య, రాంబాబు, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కార్యశాల

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : నున్న వికాస్ కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యశాల బుధవారం ముగిసింది. ఆరెంజ్ రీసెర్చ్ ల్యాబ్స్ సంస్థ వ్యవస్థాపకులు పి.మధు, అనిల్‌కుమార్, వి.హరిబాబు, కె.సాహితి తదితరులు విద్యార్థులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులు నిర్వహించినట్లు వారు చెప్పారు. కళాశాల వైస్ ఛైర్మన్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్స్ బి.రమణ, బి.రామ్మోహనరావు పాల్గొన్నారు.



వీరవల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి పూజలు



పొణుకుమాడు: వినాయక విగ్రహ నిమజ్జనంలో భక్తులు



ఆముదాలపల్లిలో విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

సందడిగా గణనాథుని నిమజ్జనోత్సవం

వీరవల్లి(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : వీరవల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలోని అభయ విఘ్నేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మట్టి గణనాథుడిని బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు ఇక్కడకు వచ్చి లంబోదరుడిని పూజించారు. తీన్‌మార్ డప్పులు, కోలాటం, నృత్యాల సందడి నడుమ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు.

ఉంగుటూరు, న్యూస్‌టుడే : మండలంలో పలు గ్రామాల్లో వినాయక ఉత్సవాలు సందర్భంగా బుధవారం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. నాగవరపాడు, పొణుకుమాడు, మానికొండ, ఆముదాలపల్లి, గారపాడు, ఆత్కూరు తదితర గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణనాథులను ఊరేగిస్తూ ఘనంగా నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

ఆపన్నులకు అండ సీఎం సహాయ నిధి



మంజూరు పత్రాలను అందజేస్తున్న తెదేపా నాయకులు

గన్నవరం, న్యూస్‌టుడే : ఆపన్నులను సీఎం సహాయ నిధి అండగా ఉంటోందని, ఎమ్మెల్యే వంశీ నిధుల విడుదలకు చొరవ తీసుకుంటున్నారని ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ అన్నారు. ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామానికి చెందిన గొల్లపల్లి ఇస్రాయేలు కుమార్తె హర్షిత పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే వంశీని కలిశారు. ఆయన సహాయనిధికి దరఖాస్తు చేయించగా రూ.40 వేలు మంజూరైంది. సంబంధిత పత్రాలను బుధవారం స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో తెదేపా మండల అధ్యక్షుడు పటమట సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారుకు అందజేశారు. సీమయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తెదేపా ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి సత్తు కోటేశ్వరరావు విమర్శించారు. బుధవారం ఆగిరిపల్లి సుందరయ్య నిలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగిరిపల్లి కొండ ప్రాంతంలో గృహాలు నిర్మించుకుని నివసిస్తున్న వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలన్నారు. అంతర్గత రహదారులు, డ్రైనేజి వ్యవస్థను మెరుగు పర్చాలనికోరారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని, ఆహార సలహా సంఘం కమిటీలను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. అటవీ భూమి సాగుదార్లందరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు జి.రాజు, ఎన్‌ఎస్.శంకరరావు, ఎం.సురేష్, సీహెచ్.శివనాగరాజు, ఎస్‌కే.సుభాని తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ మార్కెట్లో మండి పోతున్న ధరల భారంతో పట్టెడన్నం తినటానికి కూడా పేద, మధ్య తరగతి వర్గాలు ఇబ్బందులు పడే పరిస్థితి నుంచి గటెక్కించటానికి ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాలు క్రమంగా తమ లక్ష్యం నుంచి దూరం అవుతున్నాయి. నిత్యావసరాలన్నీ ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతూ కేవలం 'బియ్యం' ఒక్కటే కార్డుదారులకు అందిస్తున్న వైనం ప్రస్తుతం కళ్ల ముందు ఉంది.

- రేషన్ దుకాణాల్లో పంచదార లేదు, కిరోసిన్ ఆగిపోయినట్లే
- రాయితీ సరకుల 'మాల్స్' మాటలకే పరిమితం
- పేదల ఆహార భద్రత ప్రశ్నార్థకం


బియ్యమే మిగిలాయి...

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

గతంలో ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులకు బియ్యం, పంచదార, గోధుమలు, గోధుమ పిండి, పామాయిల్, కందిపప్పు, కారం, పసుపు, చింతపండు ఇచ్చే వారు. కిలో రూపాయి వంతున బియ్యానికి (సుమారు నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటికి) రూ.20, రూ.180కి మిగిలిన వస్తువులన్నీ కలిపి ఒక ప్యాక్‌గా(అంటే మొత్తం మీద రూ.200) అందించే వారు. కార్యక్రమం చక్కగా కొనసాగుతూ ప్రజల మన్ననలు అందుకుంటున్న తరుణంలో సరఫరాలో లోపాలు, నాణ్యత లేకపోవటంతో జనం క్రమంగా సరుకులపై ఆసక్తి చూపించటం మానేశారు. అసలు కారణాలు వెతికి పట్టుకుని మంచి పనిని కొనసాగించాల్సింది పోయి, జనం ఆసక్తి చూపించటం లేదంటూ తమకు అనుకూలంగా ఉన్న కారణాన్ని చూపించి సరకులు ఇవ్వటం ఆపేశారు. బియ్యం, పంచదార, కిరోసిన్ సరఫరా మాత్రమే కొనసాగింది.







ఇప్పుడు అవీ లేవు

రేషన్ దుకాణాలలో ఇస్తున్న అరకొర సరుకులలో కూడా ఇప్పుడు పంచదార, కిరోసిన్ ఆగిపోయాయి. గత నాలుగు నెలల నుంచి ఇవి రేషన్‌కార్డులందరికీ అందటం లేదు. గత ఏడాది వరకు పంచదారపై రాయితీని కేంద్రం భరించేది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి కేంద్రం ఈ రాయితీని ఆపివేసింది. మీరు రేషన్ దుకాణాలకు సరఫరా చేసే పంచదారపై మేము రాయితీ ఇవ్వలేం..మీరు కొనుగోలు చేసి ఇచ్చుకుంటే ఇచ్చుకోండని' రాష్ట్రాలకు స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ విషయాన్ని ప్రకటించకుండా, ప్రజలకు రాయితీ పంచదార పూర్తిగా ఇవ్వకుండా 'ఆలోచిస్తున్నాం' అంటూ నెలలు గడిపేస్తుంది. ఈ కారణంగా గత నాలుగు నెలల అందరికీ పంచదార అందటం లేదు. మరో వంక ఇదే సమయం నుంచి రాయితీ కిరోసిన్ కూడా పూర్తిగా ఆగిపోయింది.

జిల్లా	మొత్తం కార్డులు	నిలిచిన పంచదార కోటా	నిలిచిన కిరోసిన్ కోటా
గుంటూరు	13,50,551.	6,75,275 కిలోలు	13,50,551 లీటర్లు
కృష్ణా	11,73,650	5,86,825 కిలోలు	11,73,650 లీటర్లు

సరకు	రేషన్ దుకాణం ధర	బయట ధర
పంచదార	రూ. 13. 50	రూ. 42.
కిరోసిన్	రూ. 19	రూ. 45.

గ్యాస్ కనెక్షన్ లేకుండానే కిరోసిన్ ఆపేశారు

అందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడమే కిరోసిన్ ఆపేయడానికి కారణమని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రభుత్వ గణాంకాలకు, క్షేత్ర స్థాయిలో పరిస్థితులకు పొంతన లేదు. వాస్తవానికి శివారు కాలనీలలోని కొన్ని కుటుంబాలు, సంచార ప్రజలు, నిర్మాణ రంగ కార్మికులు వంటి వారంతా ఇంకా కిరోసిన్ వినియోగిస్తున్నారు. మొత్తం కార్డు దారులలో దాదాపు 5 శాతం మందికి ఇంకా వంట గ్యాస్ అందలేదు. కనీసం వారికి కూడా కిరోసిన్ ఇవ్వటం లేదు. గత నాలుగు నెలల నుంచి కొనసాగుతున్న ఈ పరిస్థితి, సెప్టెంబర్‌లోనూ కనిపించనుంది. ఆ నెలకు సంబంధించి కేవలం బియ్యం మాత్రమే సరఫరా పాయింట్లకు చేరాయి.

అదిగో మాల్... ఇదిగో మాల్

మొత్తం మీద రేషన్ దుకాణాల ద్వారా కేవలం బియ్యం పూర్తిగా అందిస్తున్నామని గ్రహించిన ప్రభుత్వం పరిస్థితి ఇలానే కొనసాగితే తాము అందించే అరకొర కమిషన్లతో దుకాణాల నిర్వహణ కూడా సాధ్యపడదని గ్రహించింది. ఇదే విషయాన్ని రేషన్ దుకాణాల అసోసియేషన్లు కూడా ప్రభుత్వానికి తెలియచేశాయి. ఈ సమస్యను పరిష్కరించటంతో పాటు ప్రజలకు రాయితీ మీద విభిన్న రకాల నిత్యావసరాలు, ఇతర వస్తువులు బయట కంటె తక్కువ ధరకు అందేలా ఈ రేషన్ దుకాణాలను 'మాల్స్'గా మారుస్తామని గత రెండు సంవత్సరాల నుంచి పాలకులు, అధికారులు చెబుతూ వస్తున్నారు. అయితే పుణ్యకాలం కాస్తా గడుస్తుంది కాని, మాల్స్ ఏర్పాటు కాని, రాయితీ సరకులు కాని ప్రజలకు అందలేదు. పరిస్థితిని విశ్లేషిస్తే పేద ప్రజల ఆహార భద్రత ప్రశ్నార్థకమన్నది తేలిపోతుంది.

కిరోసిన్ లేనట్లే..పంచదారపై నిర్ణయం తీసుకోవాలి. - చిట్టిబాబు, పౌరసరఫరాల అధికారి, గుంటూరు జిల్లా.

ప్రతి ఇంటికి వంట గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారి వివరాలు కూడా సేకరించి వారికీ కనెక్షన్లు ఇమ్మని ప్రభుత్వం సూచిస్తుంది. అందువల్లనే కిరోసిన్ ఆగిపోయింది. రాయితీ కిరోసిన్ ఇక లేనట్లే. పంచదారను కార్డుదారులందరికీ ఇవ్వటం లేదనేది వాస్తవమే. ఈ విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రేషన్ దుకాణాలను మాల్స్‌గా తీర్చిదిద్దే ప్రక్రియ కొనసాగుతోంది. హోల్‌సేల్‌గా వస్తువులు సరఫరా చేసే వారితో ప్రభుత్వ ప్రతినిధులు సంప్రదింపులు జరుపుతున్నారు. త్వరలోనే ఈ విషయం కొలిక్కి వస్తుంది.

7న రైతు సాధికార సంస్థ ముట్టడి

ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రావుల వెంకయ్య

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : ఒకే దఫా రైతు రుణమాఫీ డిమాండ్‌తో సెప్టెంబరు 7న విజయవాడ సమీపంలోని గన్నవరం వద్ద ఉన్న రైతు సాధికార సంస్థ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్టు అఖిల భారత కిసాన్‌సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షులు రావుల వెంకయ్య తెలిపారు. దేశ వ్యాప్తంగా రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబరు 1 నుంచి 7వ తేదీ వరకు రైతాంగ డిమాండ్ల వారోత్సవాన్ని నిర్వహించాలని ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐకేఎస్ సమావేశంలో తీర్మానించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్‌పేట సీపీఐ భవన్‌లో రైతుసాధికార సంస్థ ముట్టడి గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ప్రహసనంగా మారిందని, ఎన్నికల ముందు అన్ని రకాల రుణాలకు సంబంధించి రూ. 84వేల కోట్లను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 30 రకాల షరతులు విధించి రుణ మాఫీ లక్ష్యాన్ని రూ.24వేల కోట్లకు కుదించారని విమర్శించారు. ఈ కారణంగా రైతులు తాము చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. మార్చి నెలలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మూడో విడత రుణమాఫీ ద్వారా రూ.3, 600 కోట్లను కేటాయించిన ప్రభుత్వం వాటిని విడుదల చేసేందుకు 5నెలల సమయం తీసుకోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రుణమాఫీ అంతా రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. రైతుల సౌకర్యార్థం ప్రతి జిల్లాలోనూ సాధికార సెల్‌ను కలెక్టరేట్ ప్రాంగణంలోకాని వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలోకాని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, కార్యదర్శి మర్నీడు యలమందరావు, జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు, రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ జోషి, పరసా వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వెంకయ్య, ప్రసాద్, యలమందరావు తదితరులు

ఆర్టీసీ సిటీ బస్సులో పొగలు

నున్నలో ఆపేసిన డ్రైవర్ ★ ప్రయాణికులు సురక్షితం

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : నడుస్తున్న ఆర్టీసీ సిటీ బస్సు నుంచి పొగలు వస్తున్నాయని తెలియడంతో చోదకుడు అప్రమత్తమయ్యారు. బుధవారం మధ్యాహ్నం 308 నెంబరు గల బస్సు విజయవాడ నుంచి విస్సన్నపేట వెళుతోంది. నున్న చెరువు సెంటరు వచ్చే సరికి పొగలు రావడంతో చోదకుడు బస్సు నిలిపేశారు. ప్రయాణికులు కిందకు దిగారు. గ్యాస్ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై పొగలు వచ్చినట్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే సమస్యను పరిష్కరించారు. ప్రయాణికులను మరో బస్సులో గమ్యానికి చేర్చారు. విజయవాడలో ఆసుపత్రి ఎదుట మంగళవారం ఆర్టీసీ బస్సు కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నున్నలో ఆర్టీసీ బస్సులో పొగలు రావడంతో ప్రజలు ఆందోళన వ్యక్తంచేశారు.


బస్సు నుంచి పొగలు వస్తున్న దృశ్యం

పల్లెలకు ఆధునిక పశువైద్యసేవలు విస్తరించాలి

గన్నవరం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల వరకు ఆధునిక పశువైద్య సేవలు విస్తరించాలని తిరుపతి శ్రీవెంకటేశ్వరా పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణా విభాగం సంచాలకులు ప్రొఫెసర్ డాక్టర్ డి.శ్రీనివాసులు అన్నారు. గన్నవరంలోని ఎన్టీఆర్ పశువైద్య కళాశాల బోధనా పశు చికిత్సాలయ ఆవరణలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఆధునిక విధానంలో పశు వ్యాధుల నిర్ధరణను రైతులకు అందుబాటులో తీసుకురావాలని సూచించారు. శాస్త్రీయ పరీక్షా విధానం, చికిత్స విధానంపైనా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పశువైద్యులకు ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. మూగజీవాల వ్యాధులను సకాలంలో నివారించాలని పేర్కొన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు పల్లెల్లో సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య విశ్వవిద్యాలయం గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ కావూరి సదాశివరావు, విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ ఎస్.జగదీశ్వరరావు, కోర్సు డైరెక్టర్ డాక్టర్ వి.వైకుంఠరావు, విభాగాధిపతులు డాక్టర్ డి.శ్రీనివాస్‌కుమార్, పీవీఎస్ కిశోర్, డాక్టర్ రఘునాథ్, కేఎస్ శ్రీకృష్ణ పాల్గొన్నారు. శిక్షణా తరగతులకు సంబంధించిన పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వచ్చిన 30 మంది పశువైద్యులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.


శిక్షణ తరగతులకు హాజరైన పశువైద్యులు, అతిథులు

ట్రిపుల్‌ఐటీలో విద్యార్థుల ఘర్షణ

నూజివీడు రూరల్: ప్రఖ్యాతిగాంచిన నూజివీడు ట్రిపుల్‌ఐటీలో రెండు తరగతులకు చెందిన విద్యార్థులు మంగళవారం రాత్రి తీవ్ర ఘర్షణ పడ్డారు. ఒకరిపైన ఒకరు దాడులకు పాల్పడ్డారు. దీనిపై అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రాంగణంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకల్లో సౌండ్‌బాక్స్‌ల ఏర్పాటుపై విద్యార్థులు, అధికారుల మధ్య వివాదం నెలకొంది. తాము చేస్తున్న పనులను జూనియర్లు అధికారులకు చేరవేస్తున్నారని భావించిన సీనియర్ విద్యార్థులు.. జూనియర్లను మంగళవారం రాత్రి 1 నుంచి తెల్లవారుజాము 4 గంటల వరకు వేధించారు. దీనిపైన ఈ3 విభాగానికి చెందిన విద్యార్థులు ఐ3 బ్లాకు వద్ద బుధవారం నిరసనకు దిగారు. అధికారులు హుటాహుటిన అక్కడికి వెళ్లి నచ్చచెప్పి పంపించారు. ఈ4 విద్యార్థులు దాడులు చేసినట్లు తెలుస్తోంది. వారెవరో గుర్తించి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉంది. ఈ ఘటనతో తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. కొందరు అధికారులు, సిబ్బంది గ్రూపులుగా విడిపోయి విద్యార్థులను రెచ్చగొడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

పాపులర్ కప్‌ను కైవసం చేసుకున్న బెంగాల్ జట్టు

విజయవాడ క్రీడలు: ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో మూలపాడులోని డాక్టర్ గోకరాజు లైలా గంగరాజు ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్ నిర్వహించిన క్వాడ్రాంగులర్ క్రికెట్ టోర్నీలో బెంగాల్ జట్టు 'పాపులర్ కప్'ను కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేత జట్టుకు ట్రోఫీని బహుకరించారు. టోర్నీలో టి.వంశీకృష్ణ (ఆంధ్రా బ్లూ), రోషన్ సింగ్, ఆకాష్ పాండే(బెంగాల్), సనిధ్య హోర్కర్ (ఛత్తీస్‌గఢ్)లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అందుకున్నారు. కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి చుక్కపల్లి అరుణ్‌కుమార్, ఏసీఏ సెంట్రల్ జోన్ కార్యదర్శి కోకా రమేష్, ఏసీఏ క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ డాక్టర్ కింజల్ సూరత్‌వాలా, తదితరులు పాల్గొన్నారు.




విజేతగా నిలిచిన బెంగాల్ జట్టుతో అతిథులు

ఏదైనా ఇప్పుడే..!

- మంచి అలవాట్లు చిన్నప్పుడే అలవడతాయి
- నేర్పించాల్సిన బాధ్యతను విస్మరించొద్దు

జీవితంలో ఏ మంచి అలవాటైనా.. బాల్యంలోనే మొదలవుతుంది. బాల్యంలో తమంతట తాము నేర్చుకునే జ్ఞానం పిల్లలకు ఉండదు. ఆ బాధ్యత తల్లిదండ్రులదే. చిన్నప్పుడు వారికి ఎలాంటి అలవాట్లు నేర్పించారనే దాన్ని బట్టే వారి జీవితం ఆధారపడి ఉంటుంది. పదేళ్లలోపు పిల్లలకు ఏ మంచి విషయం చెప్పినా.. అది జీవితానికి ఓ మార్గదర్శనంగా మారుతుంది. కానీ.. ప్రస్తుత ఆధునిక జీవితంలో తల్లిదండ్రులు ఈ విషయాన్ని పూర్తిగా మరచిపోతున్నారు. దీంతో పెరిగిన పరిస్థితులు పిల్లలపై ప్రభావం చూపుతున్నాయి. మీ పిల్లలకు మీపై ప్రేమ, ఆప్యాయత, అనురాగం. ప్రధానంగా మీకు ఆసరాగా ఉండాల్సిన సమయంలో వారి అండదండలు కావాలంటే తల్లిదండ్రులుగా మీ గౌరవాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే వారికి మీతో విడదీయలేని అనుబంధం ఏర్పడుతుంది. ఇందుకు మన పూర్వీకుల నుంచి వస్తున్న కొన్ని మంచి లక్షణాలను వారిలో నింపండిలా.

- పటమట (విజయవాడ), న్యూస్‌టుడే



ఉత్సాహంగా నిద్ర లేవాలంటే..



రాత్రి వేళ ఆలస్యంగా నిద్రపోవడమే. దీంతో తెల్లవారుజామున నిద్ర లేవడం కుదరడం లేదు. స్కూళ్లకు వెళ్లే పిల్లలను నూటికి 80శాతం మందిని బలవంతంగా ఉదయం వేళ లేపాల్సిన పరిస్థితి ఉంటోందని మానసిక వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో బద్ధకంగా వారు పాఠశాలలకు వెళుతూ చదువుపై దృష్టి కేంద్రీకరించలేక కునికిపాట్లు పడుతుంటారు. ఇది వారిలో మానసికంగా కుంగుబాటుకు గురయ్యేలా చేస్తోంది. అందుకే.. ప్రతి తల్లిదండ్రి వారి పిల్లలకు ఉదయాన్నే నిద్ర లేవడం అలవాటు చేయాలి. చాలా సమస్యలకు ఇదే పరిష్కారం. నగరాలలో ఉండే పిల్లల్లో జ్ఞాపకశక్తి తగ్గిపోవడానికి కూడా ఈ అనారోగ్యకర నిద్ర అలవాట్లేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆహారానికో మంచి సమయముంది..



ఉదయం 7 నుంచి 8 గంటల మధ్యలో అల్పాహారం కానిచ్చేయాలి. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒకటిన్నర లోపు భోజనం ముగించాలి. రాత్రి ఏడు గంటల నుంచి 8.30లోపు తినాలి. ప్రతి పూటకూ నాలుగు నుంచి ఐదు గంటల వ్యవధి ఇవ్వాలి. ఇదీ.. ఆరోగ్యకరమైన ఆహార పట్టిక. కానీ.. నగర జీవనంలో ఇది పాటించే తల్లిదండ్రులు, పిల్లలు ఇద్దరూ లేరు. పాఠశాలలకు పంపించాలనే తొందరలో ఏదో నాలుగు ముద్దలు కుక్కేసి బస్సెక్కించేస్తారు. మధ్యాహ్నం పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఊరుకోరు కాబట్టి ఓ సమయం అలవాటవుతుంది. కానీ రాత్రివేళ 9 లోపు తింటున్న పిల్లలు కేవలం 30శాతం లోపే ఉంటున్నారు. కచ్చితంగా భోజనం విషయంలో ఒకటే సమయం పాటించేవాళ్లలో రోగాలశాతం 50శాతం తగ్గుతుంది. దీనిని చిన్నప్పుడే అలవాటు చేయాలి.

వారి గురించి చెప్పాలి..



సాయంత్రం ఇంటికి వచ్చాక మీ పిల్లలకు వారి తాత, నాన్నమ్మ, అమ్మమ్మల పేర్లు అడగండి. ఎంత మంది చెబుతారో చూడండి. కనీసం సగం మంది చెప్పినా గొప్పే. తాత, నాన్నమ్మను దాటి ముందుకెళ్లి అడిగితే.. కనీసం ఐదు శాతం పిల్లలు కూడా చెప్పలేకపోతున్నారు. తప్పు వారిలో లేదు. వారి వంశవృక్షం గురించే మీరు ఇప్పటివరకూ చెప్పలేదని చింతించండి. ఇక భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గురించి ఇంకేం చెబుతారు. ఆచార వ్యవహారాలు, పద్ధతుల గురించి కచ్చితంగా తెలియాల్సి ఉంది. అప్పుడే సమాజంపై అవగాహన, తోటి వారితో మెలిగే క్రమశిక్షణ అలవడతాయి. ఇది లేకే.. నాదారి నాది. నా బతుకు నాది. అనుకుంటూ. . చివరికి తల్లిదండ్రులనూ వదిలేసి వెళ్లిపోతున్నారు.

గాడి తప్పితే బాధ్యత మీదే..

ప్రస్తుతం ఇంజినీరింగ్ చదివిన వాళ్లు గొలుసు చోరీలు చేస్తున్నారు. బాగా చదువుకున్న వాళ్లు హత్యలు చేస్తున్నారు. పెద్దలంటే గౌరవం లేదు. చిన్న విషయాలకే.. ప్రాణాలను తీసుకునే నైజం. తిడితే ఇంటిలోంచి పారిపోవడం.. ఇలా ఒకటి కాదు ఎన్నెన్నో అవలక్షణాలు నేటివారిలో కనిపిస్తున్నాయి. వీటన్నింటికీ కారణం. వారికి మంచి చెడులపై సరైన అవగాహన కల్పించకపోవడమే. పిల్లలకు నలుగురితో మంచిగా మసలుకోవడం, బాధ్యతగా జీవించడం చిన్నప్పుడే నేర్పించాలి.

ఆత్మస్థైర్యానికి ఇదీ అవసరమే..

నిండా 20 ఏళ్లు నిండకుండానే.. తలపై జుట్టంతా ఊడిపోతోంది. ఇది వారిలో ఆత్మస్థైర్యాన్ని సైతం దెబ్బతీస్తోంది. దీనికి కారణం ఉంది. ఉదయాన్నే చలిని తట్టుకోలేక వేడి నీటితోనే నిత్యం స్నానం చేస్తుండడం వల్ల తలపై చర్మం మీద ఉండే పీహెచ్ శాతం పెరుగుతోంది. దీంతో జుట్టు రాలడం ఎక్కువ అవుతోంది. అందుకే ఉదయాన్నే నిద్ర లేచి చల్లటి నీటితో స్నానం చేయడం అలవాటు చేస్తే.. బద్ధకం ఎగిరిపోయి వారు రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉంటారు. వీరిలో జుట్టు రాలడం తక్కువ ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



రాజధానిలో 18లక్షల మంది పిల్లలు

ప్రస్తుతం కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 18లక్షల మంది ఒకటి నుంచి పన్నెండేళ్లలోపు పిల్లలున్నారు. వీరందరికీ ఈ ఎనిమిది అలవాట్లను నేర్పించగలిగితే.. మరో పదేళ్లలో ఆరోగ్యకరమైన అలవాట్లతో ఉండే యువతరాన్ని దేశానికి అందించేందుకు వీలుంటుంది. ఈ బాధ్యత ప్రతి తల్లిదండ్రీ తీసుకోవాలి. దేశం కోసం కాదు.. మీ కోసం మీరు మారి.. పిల్లలను మార్చాల్సిన అవసరం ఉంది. అమరావతి పరిధిలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 0-6 ఏళ్లలోపు ఉన్న పిల్లల వివరాలు 2011 లెక్కల ప్రకారం 9.31లక్షలు. ప్రస్తుతం వీరంతా 6 నుంచి 12 ఏళ్ల వయసుకు ఎదిగారు.

కృష్ణా జిల్లా:	4,35,884
విజయవాడ నగరం:	1,01,699
గుంటూరు జిల్లా:	4,95,729
గుంటూరు నగరం:	63,877



భావితరాలకు నేర్పించాలి..

మనకు పెద్దల నుంచి వచ్చిన అనేక గొప్ప సంప్రదాయాలు, అలవాట్లను ఆచరించడం మానేస్తున్నాం. పూర్వీకుల నుంచి నేర్చుకున్న మంచి జీవనశైలిని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అప్పుడే ఆరోగ్యకరమైన, సంస్కృతి, సభ్యత, సంస్కారంతో కూడిన యువత తయారై మన దేశకీర్తిని చాటుతుంటారు.

- డాక్టర్ ఎ.సుధీర్ బాబు, ఆచార్యుడు, పీవీపీ సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

బాల్యంలో నేర్పే విషయాలు నాటుకుపోతాయి

పిల్లల్లకు బాల్యంలో నేర్పించే మంచి విషయాలు వారి మనసుల్లో నాటుకుపోతాయి. వారి జీవితాంతం అవే ఆచరిస్తారు. శాస్త్రీయతతో ముడిపడి ఉన్న ఆచార, వ్యవహారాలను నేర్పించడంలో నిర్లక్ష్యం వహించడం వల్లే నేడు.. ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. శారీరక, మానసిక దృఢత్వం లేని బలహీనమైన యువతరం తయారవుతోంది. వారు వారినే చూసుకునే పరిస్థితి ఉండదు. ఇక కుటుంబానికి ఎక్కడ విలువ ఇవ్వగలరనేది ఆలోచించాలి.

- డాక్టర్ టీఎస్ రావు, మానసిక నిపుణులు



సగమే తింటున్నారు!

- పిల్లల ఇష్టాలకు భిన్నంగా లంచ్ బాక్స్‌లు
- పోషకాహారానికి భావి భారతం దూరం
- ఆకట్టుకునేలా భోజనం ఉండాలంటున్న నిపుణులు

చిన్నారి అరవింద్ విజయవాడలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఇంటి నుంచి తెచ్చిన లంచ్ బాక్స్‌ను రోజూ ఖాళీగా తిరిగి తీసుకెళ్తున్నాడు. తాను చేసిన వంటలు బాగా నచ్చి బాబు బాక్స్‌ను ఖాళీ చేస్తున్నాడని తల్లి భావించారు. ఒక్కసారిగా అరవింద్ అనారోగ్యానికి గురయ్యాడు. వైద్య పరీక్షలు చేయిస్తే పోషకాహార లేమి.. రక్తహీనత సమస్యతో బాధపడుతున్నట్లు తేలింది. వైద్యుడు బాలుడ్ని అక్కున చేర్చుకుని లంచ్ బాక్స్ గురించి అడగ్గా.. ఆ ఆహారం తనకు ఇష్టంలేక పారేస్తున్నట్లు చెప్పడంతో తల్లిదండ్రులు ఖంగు తిన్నారు.

న్యూస్‌టుడే, అమరావతి ఫీచర్స్

ఉరుకులు.. పరుగుల జీవితంలో అమ్మ చేతి గోరుముద్దలకు పిల్లలు దూరమవుతున్నారు. నర్సరీ నుంచే పిల్లలపై తల్లిదండ్రులు తమ ఇష్టాల్ని రుద్దుతున్నారు. దూరాభారమైనా పేరున్న బడిలోకి పంపుతున్నారు. ఒకప్పుడు పిల్లలు మధ్యాహ్న సమయంలో ఇంటికి వచ్చి భోజనం చేసి మళ్లీ బడికి వెళ్లే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఉదయం బడి బస్సెక్కితే సాయంత్రానికి ఇల్లు చేరుతారు. ఈ క్రమంలో లంచ్ బాక్స్ సంస్కృతి పెరిగింది. కానీ ఈ విధానంలో పిల్లలకు పోషక విలువలున్న ఆహారం అందట్లేదు. దీనికి అనేక కారణాలున్నాయి. పోషకాహారాన్ని పిల్లలు ఇష్టపడేలా అందిస్తే ఆరోగ్యంతో పాటు మేధాశక్తి పెరుగుదలకు దోహదం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

భోజనం కాదు.. ప్రేమ, ఆప్యాయత

బిడ్డలకు 15 ఏళ్లలోపు అమ్మ అందించేది భోజనం కాదు.. ప్రేమ, ఆప్యాయత అంటారు మాంటిస్సోరి. చిరకాలం తల్లిదండ్రుల ప్రేమ బిడ్డలకు గుర్తుండాలంటే వారికి స్వయంగా దగ్గరుండి భోజనం వడ్డిస్తూ ఆ సమయంలోనే మంచి చెడులను చెప్పాలని ఆమె సూచిస్తారు. అభివృద్ధి చెందిన దేశాల్లో దీన్ని తప్పకుండా పాటిస్తున్నారు. మన దగ్గర అంత సమయం లేదు. ఈ పరిస్థితుల్లో ఇంటి నుంచి పంపించే లంచ్ బాక్స్‌లు పిల్లలకు ఏ మేరకు కడుపు నింపుతున్నాయి..అసలు వాటిని వారు ఇష్టపడుతున్నారా..అంటే.. అనేక సందేహాలు ఎదురవుతున్నాయి.

60 శాతం మందికి లంచ్ బాక్స్‌నే.

గుంటూరు జిల్లాలో (ప్రభుత్వ, ప్రైవేటు) 4872 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఒకటి నుంచి పదో తరగతి వరకు 6,51,180 మంది, కృష్ణా జిల్లాలో 4564 పాఠశాలల్లో 5,81,721 మంది ఉన్నారు. 60 శాతం మందికి లంచ్ బాక్స్ రూపంలోనే అల్పాహారం, భోజనం అందుతోంది.

పూర్తిగా తినేది 20 శాతమే.. 12.32 లక్షల మంది విద్యార్థులకు సుమారు 7 లక్షల మంది లంచ్ బాక్స్‌లతో కడుపు నింపుకొంటున్నారు.



అది ఏ మేరకు పిల్లల్ని ఆకర్షిస్తుందనే విషయంపై నిశిత పరిశీలన చేస్తే.. లంచ్ బాక్స్‌ను ఇష్టంతో తిని ఖాళీ చేసే విద్యార్థులు కేవలం 20 శాతం మంది ఉంటున్నారు. 80 శాతం తినేవారు మరో 15 శాతం ఉంటున్నారు. సగానికంటే తక్కువ తినేవారు 65 శాతం మంది ఉంటున్నారు.

కోపగించుకోవద్దు.. బడి నుంచి ఇంటికి పిల్లాడు రాగానే ఏం చదివాం..ఎన్ని మార్కులు వచ్చాయని కాకుండా లంచ్ బాక్స్‌లో ఏ ఆహారం బాగుంది.. ఏం తిన్నావు..మిత్రులకు ఏం పెట్టావు.. వారు ఏది బాగుందన్నారని ఆరా తీయాలి. కూర బాగోలేక తినలేదని పిల్లాడు చెబితే ఆగ్రహం వ్యక్తం చేయొద్దు. అలా చేస్తే ఇకపై నిజం చెప్పడానికి ఇష్టపడరు. నెలలో రెండు, మూడు సార్లు తల్లిదండ్రులు బడికి వెళ్లి ఆరా తీస్తే మంచిది.

నార్వే, డెన్మార్క్, స్వీడన్, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లో . విద్యాపరంగా 10 అంశాల్ని ఎంచుకుంటే అందులో చదువుకంటే ముఖ్యమైన అంశంగా పోషకాహారం ఉంటుంది. నిపుణులతో తల్లిదండ్రులకు పిల్లలకు అందించాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పిస్తారు. పిల్లలు తినే ఆహారంపై అధికారులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ ఉంటుంది. వారాంతం, నెలవారీ పాఠశాల సమావేశాల్లో పిల్లల పోషకాహారంపై ప్రధాన చర్చ జరుగుతుంది. పోషక విలువలున్న ఆహారంతో పిల్లల మేధాశక్తి.. మానసిక, శారీరక ధృఢత్వాన్ని పెంపొందించే చర్యల్ని వారు చేపడుతున్నారు.



ఇలా ఉంటే ఇష్టపడతారు..

లంచ్ బాక్స్ పిల్లలకు ఇష్టపడేలా తయారు చేయడం సులభమేనని, బాక్స్‌లో పోషకాహారంగా ఇవి అందిస్తే వారు ఇష్టంతో తింటారని విజయవాడకు చెందిన న్యూట్రిషియన్, డైటీషియన్ డాక్టర్ జి.హరిత సూచిస్తున్నారు.

- ★ లంచ్ బాక్స్‌లో అల్పాహారం, అన్నం, కూర, పెరుగు వేర్వేరు బాక్స్‌ల్లో ఉండేలా చూసుకోవాలి.
- ★ అల్పాహారంగా మరమరాలు, పల్లీలు, బాదం, జీడిపప్పు వేపుళ్లు ఉంచాలి. ఒక పండు కూడా పెట్టాలి. పిల్లలకు మసాలా వంటకాలంటే ఇష్టముంటాయి కాబట్టి అలసందలు, బఠాణీ, ఇంట్లో తయారు చేసిన చాక్లెట్‌లాంటి ఉంటే మంచిది.
- ★ అటుకుల మిక్చర్, క్యారట్‌లో కొత్తిమీర, కరివేపాకు, ఉప్పు, కారం కలిపి ఉడికించింది పెట్టొచ్చు.
- ★ కొబ్బరి పదార్థాల నుంచి పోషకాలు ఎక్కువగా లభిస్తాయి. పిల్లలకు అవి నచ్చుతాయి. కొబ్బరి పిండి, పంచదార, బెల్లంతో వుండలాంటివి చేయొచ్చు. ఘుమఘుమలాడేలా వెల్లుల్లి, అల్లం ఫ్లేవర్స్ ఉండాలి.
- ★ ఏడేళ్లలోపు పిల్లలు భోజనం, కూరల్ని కలుపుకొని తినలేరు కూరలు కలిపి ఉంచే సందర్భంలో వేపుళ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- ★ ఒక కప్పు అన్నం ఉంటే రెండు కప్పుల కూర, అరకప్పు పెరుగు, ఇంట్లో తయారు చేసిన వడియాలు, కారంపూస పెట్టాలి.
- ★ అన్నంతో పాటు పప్పు, కోడిగుడ్డుతో ఆమ్లెట్ వారానికి మూడు సార్లు ఉండాలి.
- ★ పెసలు, అలసంద, బఠాణి నానబెట్టి ఉడికించి పప్పుతో కలిపి పెడితే పిల్లలకు కొత్త అనుభూతి కలుగుతుంది.

పట్టాభిపురం(గుంటూరు), న్యూస్‌టుడే

హంగులు..

- ఇంటీరియర్ ట్రెండ్ అదుర్స్
- సరికొత్త రూపులో గృహాలు

రాజధాని నగరాలైన విజయవాడ, గుంటూరుల్లో గృహాల విషయంలో నయా ట్రెండ్ నడుస్తోంది. సినిమా సెట్టింగ్‌లను తలదన్నే రీతిలో ఇంటీరియర్ డిజైన్లతో.. ఆధునికత ఉట్టిపడేలా ఇళ్లు సరికొత్త రూపును సంతరించుకుంటున్నాయి. హైదరాబాద్ నుంచి తరలివచ్చిన ఉన్నత ఉద్యోగులు, వ్యాపార కుటుంబాలు చుట్టుపక్కల ప్రాంతాల్లో నివాసం ఉంటున్నాయి. కొందరు అద్దె ఇళ్లల్లో ఉంటుంటే మరికొందరు బహుళ అంతస్తుల భవనాల్లోని ఫ్లాట్లను కొనుగోలు చేసి తమ అభిరుచికి తగిన విధంగా ఆధునికంగా తీర్చిదిద్దుకుంటున్నారు.

ముందస్తు ప్రణాళికతో: ఫ్లాట్లకు మోడ్రన్ వర్క్ ఇంటీరియర్‌కు ఇష్టపడుతుండగా..విల్లాలు, డూప్లెక్స్ ఇళ్లకు సమకాలీన డిజైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారు. దేవుని గది కొలతలు ఇంత ఉండాలి.. కిచెన్ విశాలంగా ఉండాలంటే ఎంత కావాలి, పెద్దల పడక గది ఎంతుంటే బాగుంటుంది, పిల్లల పడక గదికి, అతిథులు వస్తే.. వారికి ప్రత్యేకంగా ఉండే గది ఎలా ఉండాలి.. అమ్మానాన్నలు ఉండేందుకు ప్రత్యేకంగా గది ఉండాలనేది చర్చించి నిర్ణయానికి వచ్చాక రంగంలోకి దిగుతున్నారు.

సీలింగ్: ఇంటికి బంధువులు, అతిథులు ఎవరు వచ్చినా సోఫా, కుర్చీలో కూర్చుని ముందుగా పైకి చూస్తారు. అక్కడి నుంచే ఆధునికతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. జిప్సం బోర్డులను వినియోగిస్తున్నారు. వేడి కిందకు దిగకుండా ఇన్స్యుషిహెల్డ్ షీట్‌ను రూఫ్‌కు బిగిస్తున్నారు. అభిరుచిని బట్టి సీలింగ్‌లో గ్లాస్ కటింగ్, వెన్నీర్ డిజైన్లకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

కప్‌బోర్డ్స్: గ్లాస్ కప్‌బోర్డ్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. కప్‌బోర్డులు ఏర్పాటు చేయగా మిగిలిన గోడలకు ఓ వైపు వాల్ క్లాడింగ్, మరో వైపు వాల్ పేపర్, లేదంటే డిజైన్ పెయింట్స్ వేయిస్తున్నారు.

ఫ్లోరింగ్: ఇటాలియన్ మార్బుల్స్ ట్రెండ్ ప్రస్తుతం నడుస్తోంది. ఇటాలియన్ మార్బుల్స్, టైల్స్ విషయానికి వస్తే విట్రిఫైడ్ టైల్స్ పట్ల మొగ్గు చూపుతున్నారు.



ఇంట్లోనే హోమ్ థియేటర్

ఇంట్లోనే సినిమా థియేటర్

ఇంట్లోనే సినిమా, హోమ్ థియేటర్లను సిద్ధం చేసుకుంటున్నారు. ఇంటిల్లిపాదీ వారాంతంలో నచ్చిన సినిమా చూస్తూ హాయిగా గడిపేలా ఏర్పాటు చేస్తున్నారు. గది సైజును బట్టి రూ.1.50 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు దీనికి వెచ్చిస్తున్నారు.



ఇంటికి ఇంటీరియర్ సొబగులు

కొత్తదనం కోరుకుంటున్నారు: ఈడే మురళీకృష్ణ, ఆర్కిటెక్ట్

ఈ రోజు ఉన్న ట్రెండ్ పది రోజుల తర్వాత ఉండటం లేదు. మార్కెట్లో వేటికవే రోజురోజుకీ మారిపోతున్నాయి. అత్యాధునిక ఇంటీరియర్ డిజైనింగ్‌కు ఎక్కువ మంది ఆసక్తి కనపరుస్తున్నారు. నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉన్నంతలో ప్లానింగ్ చేసుకుంటున్నారు. మార్కెట్‌లో కూడా ఇందుకు అనుగుణంగా సామగ్రి లభిస్తోంది.










చెరగని చిరునామా..!



అలనాటి సినీ రంగ ప్రముఖుల ఫొటోలతో పోస్టు కార్డులు

తెలుగు సినిమాను ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు ఎందరో మహానుభావులు ఎనలేని కృషి చేశారు. తొలితరం నుంచి విభిన్నమైన సినిమాలతో ప్రజలను అలరించడమే కాకుండా తమ నటనతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అలాంటి చిరస్మరణీయులైన తెలుగు నటులు, దర్శకులు, నిర్మాతలు, గాయకులను గౌరవిస్తూ భారతీయ తపాలా శాఖ వారి స్మృత్యర్థం గతంలో స్టాంప్‌లను విడుదల చేసింది. ప్రస్తుతం తపాలా శాఖ నూతన విధానాలను ప్రవేశపెడుతూ ప్రజలకు చేరువయ్యేందుకు శతవిధాలా కృషి చేస్తోంది. ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా వారిని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. అలానాటి తెలుగు సినీ ప్రముఖుల స్టాంపులను, ఫొటోలతో పోస్ట్‌కార్డులను అందుబాటులోకి తీసుకొచ్చింది. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్), ఘంటశాల వెంకటేశ్వరరావు, బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి(బీఎన్ రెడ్డి), కొమ్మారెడ్డి సావిత్రి, సామర్ల వెంకట రంగారావు(ఎస్వీఆర్), అక్కినేని లక్ష్మీవరప్రసాదరావు(ఎల్వీ ప్రసాద్), అల్లు రామలింగయ్య, చెయుర్ కృష్ణారావు నాగేశ్వరన్ (నగేష్), త్రిపురనేని గోపిచంద్(గోపిచంద్), పాలువాయి భానుమతి రామకృష్ణ(భానుమతి)ల ఫొటోలు, స్టాంపులు, సినీ పరిశ్రమకు చేసిన సేవలను కొనియాడుతూ కార్డుల్లో ఆ వివరాలు పొందుపరించింది. వీరందరి ఫొటోలతో ఉన్న కార్డులను ఒక సెట్‌గా రూ.300కు అందిస్తోంది. ఆయా ప్రముఖులు ఏయే గ్రామాలకు చెందారో సంబంధిత పోస్టాఫీసు ముద్రతో కార్డులను విడుదల చేయడం ప్రత్యేకంగా చెప్పొచ్చు.

అతిథులు ఆనందపడ్డారు

ఇటీవల గుంటూరు ప్రధాన పోస్టాఫీసులో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా హాజరైన గుంటూరు, జీఎస్టీ అడిషనల్ డైరెక్టర్, నాగేంద్రరావుకు తపాలా శాఖ ఈ కార్డులను అందించగా ఆయన అమితానందం పొందారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నాగేశ్వరరావు పాల్గొనగా ఆయనకూ దీన్ని అందించగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇలా సినీ ప్రియులకు తమ అభిమాన నటుల స్టాంపులను బహుమతిగా అందిస్తే వారెంతో సంతోషపడతారని తపాలా శాఖ కార్డులను అందుబాటులోకి తెచ్చింది.

- గుంటూరు

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

TATA Ace, TATA Magic, Ape పాసింజర్, మోడల్, 10, 11, 12, 13, 14, 15, 16, వెహికల్స్ అమ్మకం. ✆ 99495 58181, 99488 37166.

BUSINESS SERVICES

Export-Import Business Training Classes (Batch-122) @ Vijayawada from 8th-10th Sep. Book before 1st Sep. Call: 8106649400

BUSINESS OFFER

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 8978148055

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97054 98444.

గ్లోబల్ శిక్షణ: పేపర్ ప్లేట్, కాండిల్, LED తయారు చేసి ఇంటి నుండి రోజు Rs.2,000- 5000 సంపాదించండి. ముడి పదార్థం ఉచితం. తిరిగి కొనుగోలు ✆ 07210009389, 09818729366.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై ✆ 95818 45120.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, సెల్: 90302 68788.

PACKERS & MOVERS

Zee Packers & Movers ★ మీ ఇంటి సామాన్లు చేరవేయుటలో నమ్మకమైన సంస్థ. లోకల్/ ఆల్ ఇండియా సర్వీస్ ✆ 98858 88786, 98856 36363.

EDUCATION

HOME TUITIONS

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

మద్యపానం మానేయడంఎలా? బరువు పెరగడానికి / తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు. విజయవాడ: శ్రీశరణం లాడ్జ్, పాత బస్టాండ్ వద్ద, బందర్ రోడ్, ప్రతీనెల 2, 16 తేదీల్లో మందులు.

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

PAYING GUEST ACCOMN.

GUEST HOUSE

T-Emperor Service Apts A/C Vididhi House for 100 Pax ★ Guest House ★ individual Rooms ★ Banquet Hall 150 Pax Siddartha Nagar ✆ 99518 49755.

విజయవాడ జయప్రకాష్ నగర్‌లో 2 BHK మరియు కారిడార్‌తో 4 A/Cలు, డైనింగ్, 2 సోఫాసెట్స్, 3 బెడ్స్, గీజర్, TVతో నెలవారీగా గెస్ట్‌హౌస్‌కు అద్దెకు. ✆ 93477 77447.

PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్‌హోమ్ వృద్ధులకు, మంచాన ఉన్నవార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

FLAT FOR SALE

S.Ft. 2,800/-లకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (VJA), IT పార్కు వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2&3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. 94401 20033, 73372 43565.

బందరురోడ్డు సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి ఎదురుగా 3 BHK అపార్టుమెంట్ అమ్మకమునకు కలదు. బందరురోడ్డుకి అతిదగ్గరలో. ✆ 91609 06566.

కానూరు సిద్ధార్థ కాలేజ్‌కి అతి దగ్గర లిఫ్ట్, కార్‌పార్కింగ్, జనరేటర్, కబోర్డ్స్, సీలింగ్ N/F గల 3 BHK ఫ్లాట్స్ అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్ వారికి ప్రాధాన్యత. ✆ 83099 39009.

Enikepadu NH-5 to 0.2 KM CRDA Approved 2 & 3 BHK 40 Deluxe Flats ★ 80 Ft Road Facing ★ Loan Facility ★ Contact: 99497 22727.

బందరు రోడ్డుకు అతి సమీపమున అశోక్‌నగర్ నందు Floor కు రెండు ఫ్లాట్స్ చొప్పున నిర్మించనున్న 3 BHK Flats అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

HOUSE FOR SALE

2 BR ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో ఆక్యుపేషన్‌కు అనువుగా అమ్మకానికి కలవు & ఇండిపెండెంట్ డూప్లెక్స్ హౌస్, 184 చ॥గ॥, 3400 చ॥అ॥లలో కొత్తగా నిర్మించి 2 కార్ల పార్కింగ్‌తో కానూరులో అమ్మకానికి కలవు. ✆ 98665 75257.

41 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌక॥తో అమ్మకం. ✆ 80961 23123.

LAND FOR SALE

కేసరపల్లి ఊరిలో ఉడా అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ ప్రక్కన 77 సెంట్లు పొలము అమ్మకానికి కలదు. ✆ 98495 78475.

PLOT FOR SALE

విజయవాడ - గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

నున్న - అడవినెక్కలం కుశలవనగర్ ఎంప్లాయీస్ కాలనీలో తక్షణ ఇంటి నిర్మాణానికి ప్లాటు చ॥గ॥ 4,600/- & మాదలవారిగూడెం వద్ద 1584 చ॥గ॥, చ॥గ॥ 4,300/- ✆ 83090 94588.

COMMERCIAL SPACE FOR SALE

విజయవాడ, సూర్యారావు పేట, కోవెలమూడివారి వీధి (స్వాతి ప్రెస్ రోడ్డు)లో గల (ఈశాన్యం బిల్డింగ్), నూతన కట్టడం, విస్తీర్ణం: చ.అ. 2732లు, పార్కింగ్ ఏరియా చ.అ. 200 గల 2వ అంతస్థు అమ్మకమునకు కలదు. ✆ 99852 14517.

LEASE / RENT

VJA BRTS రోడ్ మోడరన్ సూపర్ మార్కెట్ జంక్షన్ చెర్రీస్ బార్ ఎదురుగా G+3 బిల్డింగ్ సుమారు 6 వేల చ.అ. పార్కింగ్ సౌకర్యంతో బ్యాంకులు/ ఆఫీసులకు విడిగా/మొత్తంగాగాని లీజుకు ఇవ్వబడును. ✆ 90001 91144.

WANTED

ఖాళీస్థలం కావలెను: కానూరు, సింగ్‌నగర్, రామవరప్పాడు, గురునానక్‌నగర్ ఏరియాలలో 350 చ.గ. - 500 చ.గ.ల లోపు స్థలం కావలెను. నో బ్రోకర్స్. ✆ 99897 43699.

TO-LET

SLV అంజని హైట్స్, Opp: పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి అన్ని సౌకర్యాలతో గేటెడ్ కమ్యూనిటీలో 3 BHK ఫ్లాట్స్ అద్దెకు కలవు. ✆ 99122 43303, 91776 66066.

LIC కాలనీ నెల్సన్ మండేలా పార్క్ ప్రక్కన పార్క్‌ఎవెన్యూ 2250 S.Ft, E/F లిఫ్ట్, కార్‌పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. ✆ 0866-2435657, 93944 35657.

రామవరప్పాడురింగ్ Kay హోటల్ వెనుక E/F 2500 S.Ft డూప్లెక్స్ 3 B/R ఇల్లు అన్ని సౌ॥లతో (3 A/cలు, గీజర్, ఫ్రిజ్, కాట్స్, దివాన్, పరుపులు, For Res/ Comm/ గెస్ట్‌హౌస్) ✆ 83093 43977.

చుట్టుగుంట సెంటర్, BSNL ఆఫీసు ఎదురు సందు JMD భవన్ G/Fలో (తూర్పు) 1600 చ॥అ॥ 3 BHK ఫ్లాట్ కార్ పార్కింగ్, AC, ఫర్నీచర్‌తో సహా ఫ్యామిలీస్/ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 04646

COMMERCIAL

విజయవాడ బెంజి కంపెనీ దగ్గర NH ప్రక్కన శ్రీ రామ్‌నగర్ నందు 4200 Sft గోడౌన్స్‌కు కార్పోరెట్ ఆఫీసులకు అద్దెకు కలదు. Ph No. 9908046666, 9705977715

ఏలూరురోడ్డు, రామమందిరం వీధిలో, సుమారు 1000 S.Ft. గల 1st ఫ్లోర్, W/F, 3 పోర్షన్లు, విడివిడిగా లేదా మొత్తంగా అన్ని వసతులతో ఆఫీసు/ రెసిడెన్షియల్‌కు అద్దెకు. ✆ 81219 99800.

SECONDS SALE

శ్రీ బాలాజీ ట్రేడర్స్ పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

JOBS

Wanted Telecallers 2 "Y" Exp. Female Non Locals Only. Accomidation Free Per Month 30,000/- Machilipatnam. ✆ 95150 48039.

Jobs in Singapore & Malaysia. Salary + OT, Room + Food. Qul: 10th to PG: Dial Institutions. ✆ 94939 18211.

Wanted Asst. Warden/ Warden: Expd/ Ex Serviceman preferred. Cont: NTTF Technical Training Centre, Davajigudem, Gannavaram - 521 101, Krishna Dist. ✆ 08676 - 252472. Email: gtc@nttf.co.in

Wanted Marketing Executives Lady Office Incharges (with Inter) Smart Kitchen 'n' Interiors, Near Manorama Hotel, MG Road, VJA. ✆ 90630 10101.

సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం+కమీషన్ మరియు టీం ఉన్న ఏజెంట్లు కావలెను. ✆ :89995 55666, 90006 16677.

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ విజయవాడ ఆటోనగర్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివిన వారు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో అనుభవం కల్గినవారు మరియు సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు సిబ్బంది కావలెను. ✆ 88863 24444.

Wanted Accountants with 5+ Yrs Exp in Construction Industry to work in Bhadrachalam, Anuppur (MP), Korba (CG) ★ walk-in from 10 AM - 6 PM @Cis Cons Pvt, Ltd., ★ KP Nagar, Plot No:39, Near Stella College, VJA. ✆ 0866 - 2493399.

Leading Cosmotic Clinic Require Good Looking Female Manager & Pro M/F Receptionist, Therapist. Attractive Salary Freshers also Apply. ✆ 97040 42555.

Wanted: ABM's (Male Candidates) to work at Machilipatnam. Having Only Degree with Good Communication Skills. ✆ 72077 71855, 81213 20891.

Wanted Fresh Graduates Male Below 25. Fluent in English for Post of Medical Rep: Salary+Allowances 18000/-. Venue on 02-09-2017. 10AM to 1PM At Hotel Central Inn, Beside Naaz Theatre, Station Road, Guntur. ✆ 92464 21550, 98490 91550

Walk-in- Interviews/ Faculty. Branches: Mechanical, Civil. Cont: 90107 00081, 82. Diviseema Polytechnic, Avanigadda, Krishna Dist.

Software (Java/.net/ Robotics) B.Pharmacy/ M.Pharmacy/ SAP Security/ Accountant/ EEE/ ECE/ Mech/ Delivery Boys. ✆ 0866 - 6641333.

'VETA' Spoken English Institute, VJA. Wanted Receptionist & Counselor, Further Details Pl. Call: 77026 00114, 93934 11110.

AADHAR Enrollment Work: Required Qulified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

Career Opportunity in FA Capital. Team Leaders-2 Nos. Qly: Degree with 3 Yrs. Exp in Calling Industry. ✆ 89777 50666.

Teachers for Primary EM Maths, Tel, Computer Teacher. Jack Nelle School, Bypass Road, Nidamanuru, VJA. Interviews: 9 AM to 11 AM Only.

WANTED AREAWISE Dealers for Indian Govt. Technology Product in Krishna, Guntur Districts. Accured Income. 98663 86402.

Wanted Lady Experience Teachers to Teach Highiar Classes All Subjects. Add: Nyzamgate, Winchipet, VJA-1 ✆ 80196 67999.

నందిగామలో జాబ్‌చేయుటకు 10th, ఇంటర్, ITI, డిగ్రీ పాస్/ ఫెయిల్ 17 to 28 సం॥లోపు గల యువకులు కావలెను. ఎటువంటి ఫీజు ఉండదు. ✆ 77024 84741.

విఘ్నేష్ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ హాస్పటల్‌కి B.Com/ M.Com అర్హత కలిగిన రిసెప్షన్ ఇన్‌ఛార్జ్ మరియు పార్ట్‌టైమ్ అకౌంటెంట్ కావలెను. ✆ 0866 - 6631234.

VJA లోని లోన్స్ & భీమా బేస్డ్ MNCకి పర్మినెంట్ & పార్ట్‌టైం ఎంప్లాయీస్ M/F కావలెను. Q: ఇంటర్ to డిగ్రీ, వ: 23 to 36, Sal: 5K to 18K, ESI, PF. ✆ 80745 99880.

కారుయొక్క మైనర్‌రిపేర్లు (బంపర్లు, డోర్లు మొ॥) చేయగల యువకుడు కావలెను. సంప్ర: శరత్ ట్రావెల్స్, అశోక్‌నగర్, విజయవాడ-7. ✆ 0866- 2554501, 2554502.

ప్రముఖ టెలికాం సంస్థ నందు పనిచేయుటకు టలీకాలర్స్ (F) కావలెను. Full Time/ Part Time. నియర్ శారద కాలజీ, సత్యనారాయణపురం. ✆ 97014 84878.

ప్రముఖ టెలికాం సంస్థ నందు పనిచేయుటకు లేడి టెలీకాలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Opp: SBI గాంధీనగర్. ✆ 93935 35444, 80997 77577.

రిటైర్డ్ అధికారులు, అనధికారులు ఎవరైనా స్త్రీ/ పురుషులు నెలకు 30 వేలు నుండి 1 1/2 లక్షలు మీరు ఇంటి వద్దనే ఉండి సంపాదించుకోవచ్చును. ✆ 93908 94324.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి. మైలవరం బ్రాంచినందు పనిచేయుటకు బ్రాంచి మేనేజరు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ, వయస్సు: 35 సం॥ల లోపు, ఏదైనా ఇన్సూరెన్స్ రంగం, ఇతర ఫైనాన్స్ సంస్థలలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 98498 24080, 90100 71818.

ఆఫీసు, గోడౌన్‌నందు పనిచేయుటకు హెల్పరు, గూడ్సు ఆటో డ్రైవరు కావలెను. (బ్యాడ్జీ కలిగిన) గిరివీధి, 23-7-12, SN పురం. ✆ 98483 61888, 88855 47346.

ప్రముఖ ఇంటీరియర్ షోరూంలో పనిచేయుటకు కనీసం 2 సం॥ అనుభవం గల డిటిపి, ఫోటోషాపి ఆపరేటర్స్ కావలెను. సంప్ర: ఘర్ సన్‌సార్, రాజగోపాలచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-2. ఫోన్స్: 2572640, 98492 35980.

ప్రముఖ బ్యాంకింగ్ సెక్టార్‌లో నందిగామ, జగ్గయ్యపేట, IBM, VJA, నూజివీడు, గన్నవరంలో బ్యాంక్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qly: డిగ్రీ. Sal: 11,000/-, ఇంటర్వ్యూ: 31st Sep 10.00 AM. ✆ 93943 33445.

ఉచిత బ్యూటీషియన్ శిక్షణ (స్త్రీలకు మాత్రమే) మొత్తం 50 రకాల ఐటమ్స్‌పై శిక్షణ. సర్టిఫికేట్ ఇవ్వబడును. శిక్షణ తరువాత 10 వేలు ఆపై॥ సంపాదించుకోవచ్చు. ✆ 73820 42959.

విజయవాడలోని ప్రముఖ ఫ్లెక్సి ప్రింటింగ్ నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్లు, హెల్పర్లు కావలెను. ✆ 98664 75751.

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17.5-25 సం॥లు Ph: 09632455221

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

Corporate కంపెనీలో పనిచేయుటకు Retired/ VRS/ Employees కావలెను. Sal + Incentives ఇవ్వబడును. ✆ 95023 67429, 83746 15666.

ప్రముఖ రిటైల్ ఫార్మసీ కొరకు విజయవాడ పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు ఫార్మసీ, మేనేజ్‌మెంట్‌లలో అనుభవం కలిగిన మరియు ఫ్రెషర్స్ కావలెను. ✆ 81878 96425, 82972 55502.

విజయవాడ పరిసర ప్రాంతాల్లో ప్రముఖ రిటైల్ ఫార్మసీ బ్రాంచీలలో క్లినిక్ ఏర్పాటు చేయాలనుకునేందుకు ఫుల్‌టైమ్ లేదా పార్ట్‌టైమ్ డాక్టర్లు కావలెను. ✆ 81878 96425, 82972 55502.

పటమట TATA SKY ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన లేడి టెలీకాలర్స్, మా॥ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్. సంప్ర: 0866 - 6667772.

నెం.1 టెలికాం కంపెనీ Airtelలో Sim సేల్స్ ప్రమోటర్స్ కావలెను. జీతం: 10K. Q: 10th, ఇంటర్, డిగ్రీ. (4G స్మార్ట్ ఫోన్ తప్పనిసరి) VJA. ✆ 99080 11219, 99891 16608.

TOURS & TRAVELS

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రో॥ 7200/- 10-9 & 15-9 ★ కాశిమినిటూర్, కాశి, ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 7674806567

కావేరి పుష్కర యాత్ర ది.20/9/17, 4రో॥ 12 క్షే॥ A.C బస్సు 4,500/- N/A.C బస్సు 3,500/- రూ. 1 పూ॥భో॥, 2 పూ॥ టిఫిన్ (కాణిపాకం, శ్రీరంగం, చిదంబరం మొ॥) ✆ 94917 28869.

BOOK YOUR COLOUR CLASSIFIED

₹700/- (5 Lines)

BLACK & WHITE CLASSIFIED

₹600/- (5 Lines)

PH: 80087 09525, 80080 12644, 80087 09526

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం



2న బక్రీద్ నమాజ్

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: బక్రీద్ సందర్భంగా ఏటా నిర్వహించే ఈదుల్ అజ్‌హా(బక్రీద్) నమాజ్‌ను ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ముస్లిం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. బుధవారం లబ్బీపేటలోని ముస్లిం అభివృద్ధి సొసైటీలో బక్రీద్ నమాజ్ గోడపత్రికను ఆవిష్కరించారు. సెప్టెంబరు 2న ఉదయం 7 గంటలకు ఈద్ సందేశం, నమాజ్ 7.30 గంటలకు నిర్వహిస్తారన్నారు. ఈద్‌గాహ్ కమిటీ సభ్యులు షేక్ మునీర్ అహ్మద్, మౌలానా మగ్బూల్, మన్సూర్ అహ్మద్, పాల్గొన్నారు.

'గోవును గౌరవిస్తాం'

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : హిందువులు దైవంగా భావించే గోవును గౌరవిస్తామని ముస్లిం ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు ఒకరి మనోభావాలను ఒకరు గౌరవించుకొని ముందుకు వెళుతున్నారన్నారు. ఐక్యమత్యంగా ఉంటున్న క్రమంలో వారు పవిత్రంగా భావించే గోవులను వధించేది లేదని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం కూడా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు.

శిష్ట కరణాలను ఓబీసీల్లో చేర్చాలి

కాళేశ్వరరావు మార్కెట్, న్యూస్‌టుడే: శిష్టకరణాలను ఓబీసీల్లో చేర్చాలంటూ ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడ పాతబస్తీలో కృష్ణా జిల్లా శిష్టకరణాల సంఘం ఓబీసీ సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గమ్మ ఉమాశంకర్ పట్నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ పట్నాయక్ మాట్లాడుతూ ఓబీసీల్లో చేర్చాలని ఇప్పటికే ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాలు అందించామని తెలిపారు. అక్టోబరు 15న విశాఖలో జరిగే ఆలిండియా ఓబీసీ సాధన గర్జనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ ఓబీసీ సాధనకు జిల్లా నాయకులు కలసి పనిచేయాలని కోరారు. నాయకులు పట్నాయక్, బుజ్జి, ఎ రాజా, వి శ్రీనివాస్, బి నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

రేపటి నుంచి శిరస్త్రాణం తప్పనిసరి

☛ మొదటిసారి రూ.100 జరిమానా ☛ రెండోసారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు

☛ రహదారి భద్రత సమితి సమావేశంలో కలెక్టరు లక్ష్మీకాంతం



మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల్లో ప్రాణ రక్షణ నిమిత్తం జిల్లాలో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణ (హెల్మెట్) ధారణ తప్పనిసరి చేస్తున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. హెల్మెట్ ధరించకుండా తిరిగితే పోలీసులు కేసులు నమోదు చేస్తారని పేర్కొన్నారు. శిరస్త్రాణం ధరించకుండా మొదటిసారి పట్టుబడితే రూ.100ల జరిమానా విధిస్తారని, అదే వ్యక్తి రెండోసారి పట్టుబడితే డ్రైవింగు లైసెన్సును రద్దు చేయనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. విజయవాడ నగరంలోని తమ విడిది కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రహదారి భద్రతా సమితి సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ అన్ని ప్రధాన కూడళ్లలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. నగర జాయింటు పోలీసు కమిషనర్ జె.వి. రమణకుమార్ మాట్లాడుతూ హెల్మెట్ లేని కారణంగా రహదారి ప్రమాదాల్లో అధిక మరణాలు సంభవిస్తున్నాయన్నారు. డీసీపీ కాంతి రాణా మాట్లాడుతూ నగరంలోని వివిధ కూడళ్లలో ద్విచక్ర వాహనాల ప్రమాదాల సంఖ్య ఎక్కువగా నమోదు అవుతున్నాయని, ఈక్రమంలో హెల్మెట్ ప్రాధాన్యాన్ని వాహనచోదకులు గుర్తించాలన్నారు. డీటీసీ మీరా ప్రసాద్ మాట్లాడుతూ శిరస్త్రాణం వాడకంపై అవగాహన కల్పించేలా అన్ని ప్రధాన కూడళ్లలో మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. నాలుగు చక్రాల వాహన దారులు సీటు బెల్టును విధిగా ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో వీఎంసీ కమిషనరు జె.నివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ (క్వాలిటీ కంట్రోలు) జాన్ మోజెస్, విజయవాడ ఆర్డీఓ ఎస్. హరీష్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

దసరా నాటికి కృష్ణలంక సబ్‌వే పనులు పూర్తి

దసరా ఉత్సవాలను పురస్కరించుకుని కనకదుర్గ పైవంతెన నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు, కనకదుర్గ పైవంతెన పనుల నిర్మాణం తదితరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ దసరా నాటికి కృష్ణలంక సబ్‌వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. దసరా ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను మళ్లించడానికి పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పై వంతెన నిర్మాణ పనులను మరింత వేగంగా చేసేలా నిర్మాణ సంస్థ సోమా కంపెనీ వారు అదనపు సామగ్రి, అదనపు కూలీలను సమీకరించుకోవాలన్నారు. దసరా నాటికి టోల్‌గేట్ వద్ద జరుగుతున్న అండర్ టన్నెల్ మార్గంతో పాటు, మెట్ల పనులు పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సొరంగం నుంచి సితార సెంటరు వరకూ, కబేళా రహదారి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గొల్లపూడి నుంచి షాబాదు రోడ్డు పనులను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు సోమా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

గవర్నర్‌పేట (విజయవాడ): జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలకు ఆదాయం తెచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. సెప్టెంబరు 30వ తేదీకల్లా చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాల ఏర్పాటును పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం ఉదయం మహాత్మాగాంధీరోడ్డులోని అమరావతి కన్వెన్షన్ హాలులో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్)పై ఆయన మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖ అధికారులతో కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఘన వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కలిగించి వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. దీని కోసం ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్‌లను నియమించాలని ఆదేశించారు. గ్రామసభలు నిర్వహించి చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలపై అవగాహన కల్పించాలని కోరారు. జనాభా ఆధారంగా ఆయా గ్రామ పంచాయతీలకు సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాలకు ఉపాధి హామీ నిధులు మంజూరు చేస్తామన్నారు. 9 వేల కన్నా ఎక్కువ జనాభా ఉంటే రూ.12 లక్షలు, 5 నుంచి 9 వేల మధ్య జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 8లక్షలు, 2 నుంచి 5వేల మధ్య జనాభా ఉన్న పంచాయతీలకురూ.5లక్షలు, 2వేల కన్నా తక్కువ ఉన్న పంచాయితీలకు రూ.3.5లక్షలు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పంచాయితీరాజ్ అదనపు కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ ఘన వ్యర్థ కేంద్రాలు వర్మి కంపోస్టు కేంద్రాలుగా ఉపయోగించుకొని పంచాయతీలకు ఆదాయవనరుగా మార్చుకోవచ్చన్నారు. కార్యశాలలో జేసీ గంధం చంద్రుడు, డీఆర్ఓ ఎం.వేణుగోపాలరెడ్డి, ఆర్డీవోలు చక్రపాణి, సాయిబాబు, హరీష్, రంగయ్య, జడ్పీ సీఈఓ శ్రీదేవి పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో సూపర్ స్పెషాల్టీ కోర్సులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): చిన్న ఆవుటపల్లిలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చి ఫౌండేషన్‌లో ఈ విద్యాసంవత్సరం(2017-18) నుంచి కార్డియాలజి, యూరాలజీ విభాగాల్లో సూపర్ స్పెషాల్టీ కోర్సులు ప్రారంభించనున్నట్లు కళాశాల డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ పీఎస్ఎస్ మూర్తి అన్నారు. బుధవారం పీబీ సిద్ధార్థ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అన్ని సూపర్ స్పెషాల్టీ విభాగాలతో వైద్యసేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది నుంచి కార్డియాలజీలో డీఎం, యూరాలజీలో ఎంసీహెచ్ కోర్సులు ప్రారంభించడానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం ఆఫ్ హెల్త్ సైన్సెస్ అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. డీఎం(కార్డియాలజీలో) రెండు సీట్లు, ఎంసీహెచ్(యూరాలజీలో) రెండు సీట్లకు అనుమతి లభించిందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.చందర్, కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సంపత్, యూరాలజి ప్రొఫెసర్ డాక్టర్ సూర్యకుమారి పాల్గొన్నారు.

దూండీ గణపతి మండపంలో భక్తుల సందడి

సత్యనారాయణపురం, (విజయవాడ): దూండీ గణేశుని మండపంలో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రంలోనే అతిపెద్ద వినాయకుడి మట్టి ప్రతిమను దర్శించుకొనేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. బుధవారం రాత్రి రాష్ట్ర మంత్రి శిద్ధారాఘవరావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రస్తుతకాలంలో ఎంతో అవసరమన్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకూడా అవసరమేనని దీనిని దృష్టిలోఉంచుకుని నిర్వాహకులు మట్టి గణపతినిచేయడం అభినందనీయమన్నారు. మంత్రి దంపతులను కమిటీ సభ్యులు రవి, ముక్తేశ్వరరావు, సుబ్బారావు, రాజేష్ తదితరులు సత్కరించారు. భక్తి శ్రద్ధలతో పూజలు... ఉదయం నిర్వహించిన గణపతి హోమంలో కమిటీ సభ్యులు, కుటుంబాలు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన మహిళ కోలాటనృత్యం ఆకట్టుకుంది.



భక్తుల ప్రత్యేక పూజలు



మంత్రి రాఘవరావు పూజలు

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

అమరావతి సమాచారం



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో వేకువ జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కళ్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు నిర్వహిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 102 బంగారు పుష్పాలతో పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,116 చెలించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.



రూ.300 దర్శనం టిక్కెట్లు : సెప్టెంబరు 10 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

కాటేజిలు : అక్టోబరు 27 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్నవి కేటాయిస్తారు.

అర్జిత సేవలు : అక్టోబరు 30వ తేదీకి గురువారం జారీ చేయనున్నారు.

ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

గమనిక : దర్శనం, సేవా టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్ కార్డులలో ఏదో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

★ రూ.300 టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

★ సేవా టిక్కెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు కచ్చితంగా కేంద్రానికి రావాలి.

★ వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు అంగీకరించరు.

★ కేంద్రం తెరిచి ఉండే వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు.

-న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

స్వరాజ్యమైదాన్ రైతుబజారులో (నిన్నటి ధరలు)

విజయవాడ సబ్‌కలెక్టరేట్: వంకాయలు రూ.22/24, టమాట రూ.24, బెండ రూ.12, పచ్చిమిర్చి రూ.17, కాకర రూ.11, బీర రూ.12, క్యాబేజి రూ.19, క్యారెట్ రూ.43, దొండ రూ.13, బంగాళదుంప రూ.13, ఉల్లిపాయలు రూ.20, గోరుచిక్కుళ్లు రూ.17, దోస రూ.10, సొర రూ.8/10, పొట్ల రూ.10/12, అరటికాయ రూ. 8/7, చామదుంప రూ.25, ములక్కాయ రూ.5/6, ఆకు కూరలు 1 కట్ట రూ.2, కంద రూ.24, బీట్‌రూట్ రూ.24, కీరదోస రూ.18, బీన్స్ రూ.52, క్యాప్సికమ్ రూ. 42, నిమ్మ (డజను) రూ.14/16, కొత్తిమీర కట్ట రూ.6/12, పుదీనా రూ.3/7, ముల్లంగి రూ.8, పచ్చిమామిడి రూ.6/8, అల్లం రూ.60/44. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.



అర్జున్‌రెడ్డి.. శకుంతల, శైలజ, సౌమ్య, నీలిమ, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), రాంగోపాల్, దుర్గామహల్, వెంకటకృష్ణ (పోరంకి), రామచంద్ర (కంకిపాడు), వెంకటేశ్వర డీలక్స్ (ఇబ్రహీంపట్నం)

వివేకం.. అలంకార్, స్వాతి, శ్రీనివాసమహల్, రాఘవేంద్ర, వినాయక్, విజయలక్ష్మి (కానూరు), విజయలక్ష్మి (కంకిపాడు), శివకృష్ణ (కొండపల్లి),

వి.ఐ.పి. -2.. జయరాం, వెంకటస్వర్ణ ప్యాలెస్, శ్రీనివాస (పోరంకి), **లై..** స్వర్ణాప్యాలెస్,

ఆనందో బ్రహ్మ.. వెంకటేశ్వర ప్యాలస్, రాజకుమారి, రామకృష్ణ,

Annabelle, A Gentleman.. నవరంగ్, **సోగ్గాడే చిన్నినాయనా..** కళ్యాణచక్రవర్తి, **నేనే రాజు నేనే మంత్రి..** అన్నపూర్ణ, శ్రీచంద్ర (కంకిపాడు), **జయ జానకి నాయక..** అప్సర, వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), బాలాజీ (ఇబ్రహీంపట్నం), **ఫిదా..** కపర్థి, **వివేకం, ఆనందో బ్రహ్మ..** బాలాజీ సినీవిల్లా (పోరంకి),

రవీంద్రసినిమాస్ (పాయకాపురం): వివేకం, అర్జున్‌రెడ్డి, వి.ఐ.ఇపి.-2, నేనేరాజు నేనే మంత్రి, ఆనందో బ్రహ్మ

జి3 - రాజ్, యువరాజ్: అర్జున్‌రెడ్డి, వివేకం, వి.ఐ.పి.-2, ఆనందో బ్రహ్మ,

మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): అర్జున్‌రెడ్డి, వి.ఐ.పి.-2, వివేకం

సినీ పోలీస్ (PVP) (యం.జి. రోడ్): వివేకం, అర్జున్‌రెడ్డి, ఆనందోబ్రహ్మ, వి.ఐ.పి.-2, నేనేరాజు, నేనేమంత్రి, ఫిదా, జయ జానకి నాయక, Annabelle తెలుగు, A Gentleman.. (హిందీ)

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): A Gentleman.. (హిందీ), ఆనందోబ్రహ్మ, Annabelle (తెలుగు) అర్జున్‌రెడ్డి, Dark Tower, **ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, Quidi Band (హిందీ), వి.ఐ.పి.-2, వివేకం, జయ జానకి నాయక,**

Y. Screens: (బస్టాండ్): అర్జున్‌రెడ్డి, వి.ఐ.పి.-2, వివేకం, ఆనందో బ్రహ్మ

విష జ్వరంతో ఇద్దరి మృతి

✧ మృతుల్లో పదో తరగతి విద్యార్థి
✧ ఆందోళనలో ప్రజలు
✧ ఆరాతీసిన కలెక్టర్ లక్ష్మీకాంతం

వెదురుపావులూరు, ముస్తాబాద (గన్నవరం), న్యూస్‌టుడే : మండల పరిధి ముస్తాబాద పంచాయతీ వెదురుపావులూరు గ్రామంలో ఒకే రోజు ఇద్దరు విష జ్వరంతో మృతిచెందారు. గ్రామానికి చెందిన తాటి వెంకటేశ్వరరావు (55) గత కొంత కాలంగా జ్వరంతో బాధపడుతున్నారు. విజయవాడలో చికిత్స పొందుతున్నారు. జ్వరం తర్వాత బ్రెయిన్ ట్యూమర్ వచ్చినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఆయన బుధవారం మృతిచెందారు.

✧ వెదురుపావులూరు గ్రామానికి చెందిన ఖాదర్‌బాషా కుమారుడు ముస్తాఫా (15) గన్నవరంలోని వీఎస్ సెయింట్ జాన్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. అతని చదువుకోసం గన్నవరంలోని చర్చినగర్‌లో నివాసం ఉంటున్నారు. వారం రోజులుగా ముస్తాఫాకు జ్వరం వస్తుండటంతో తల్లి ఆర్ఎంపీ వైద్యుల వద్ద చూపించింది. పరిస్థితి చేయిదాటే క్రమంలో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిని ఆశ్రయించారు. చికిత్స పొందుతున్న విద్యార్థి బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని ఖననం చేయటానికి స్వగ్రామానికి తీసుకువెళ్లారు. జ్వరంతో బాధపడుతూ ఇద్దరు మృతి చెందటంతో విషజ్వరాలు ప్రబలాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం గ్రామంలో పరిస్థితి గురించి వాకబు చేశారు. తాటి వెంకటేశ్వరరావు ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నాడని, విషజ్వరంతో మృతి చెందిన విద్యార్థి గన్నవరంలో నివాసముంటున్నట్లు అధికారులు తెలియజేశారు. పాలకులు, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీచేశారు.



మృతి చెందిన ముస్తాఫా (పాత చిత్రం)

ముస్తాబాద గ్రామ సర్పంచి కైలే ఆదిలక్ష్మి, కార్యదర్శి మృతుల పరిసరాలను పరిశీలించి ఉన్నతాధికారులకు వివరాలు తెలియజేశారు. విషజ్వరాల ప్రచారంపై మండల వైద్యాధికారిణి డాక్టర్ సంధ్యను వివరణ కోరగా.. గ్రామాల్లో జ్వరాలు ఉన్న విషయం వాస్తవమేనని, కానీ విషజ్వరాలు, ప్రాణాంతక జ్వరాలు లేవని తెలిపారు. ఇప్పటికే వైద్య సిబ్బందిని మండల వ్యాప్తంగా అప్రమత్తం చేసినట్లు ఆమె వివరించారు.

కల్తీ ఆయిల్ తయారు చేస్తున్న నిందితుడి అరెస్టు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: మడ్డి ఆయిల్ నుంచి ఆయిల్ తీసి దానికి రంగు కలిపి ఇంజన్ ఆయిల్‌గా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని గవర్నర్‌పేట పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కృష్ణలంకకు చెందిన డి.బ్రహ్మయ్యకు హనుమాన్‌పేటలో మెకానిక్ దుకాణం ఉంది. ఇతను మెకానిక్ దుకాణాల నుంచి మడ్డి ఆయిల్ కొనుగోలు చేసి తీసుకువస్తుంటాడు. దాన్ని శుభ్రం చేసి వచ్చిన ఆయిల్‌కు రంగు కలిపి ఇంజిన్ ఆయిల్ అంటూ విక్రయించేవాడు. దీనిపై సమాచారం రావటంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి కల్తీ ఇంజిన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇదే విధంగా కొండపల్లిలో ఒక కార్ఖానాపై కూడా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి కల్తీ ఇంజిన్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

నకిలీ ఇంజిన్ ఆయిల్ సూత్రధారి ..

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం దర్గా స్థలాల్లో నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీ సూత్రధారి రామకృష్ణారెడ్డిని భవానీపురం స్టేషన్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. కొన్ని రోజుల క్రితం టాస్క్‌ఫోర్స్, పోలీసులు సంయుక్తంగా తయారీ కేంద్రంపై దాడి చేసి ఇంజిన్ ఆయిల్ డబ్బాలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి రామకృష్ణారెడ్డి పరారీలో ఉన్నాడు. అతడిపై నిఘా ఉంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అర్జున్‌రెడ్డి సినిమాను నిలిపివేయాలి

జాయింట్ సీపీకి వైకాపా నాయకుల విజ్ఞప్తి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: అర్జున్‌రెడ్డి సినిమాలో అభ్యంతరకర సన్నివేశాలున్నాయని ఆ సినిమాను వెంటనే నిలిపివేయాలని వైకాపా ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.గౌతంరెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం ఆయన పోలీస్ కమిషనరేట్‌లో జాయింట్ సీపీ బి.వి.రమణకుమార్‌ను కలుసుకుని ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సినిమాలో యువతను తప్పుదోవ పట్టించేలా పలు సన్నివేశాలున్నాయని ఆరోపించారు. వెంటనే సినిమాను నిలిపివేసి డైరెక్టర్ వంగా సందీప్‌రెడ్డి, నిర్మాత ప్రణయ్ వంగ, కథానాయకుడు అర్జున్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా కార్పొరేటర్లు పుణ్యశీల, కరీమున్నీసా మాజీ కార్పొరేటర్లు అవనిగడ్డ సునీత, విజయలక్ష్మి, వరలక్ష్మి, వేదాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గడువు పూర్తయినా డబ్బులు చెల్లించరా?

కృష్ణలంక, న్యూస్‌టుడే: గడువు పూర్తయినా చిట్‌ఫండ్ నిర్వాహకులు తమకు అందజేయాల్సిన మొత్తాన్ని చెల్లించడం లేదని బాధితులు ఆందోళన చేపట్టారు. లబ్బీపేట వెంకటేశ్వరస్వామిగుడి వీధిలో చెన్నై కేంద్రంగా తిరిపుర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో సుమారు నాలుగేళ్లుగా కార్యాలయం నడుస్తోంది. ఖాతాదారుల నుంచి రోజువారీ, నెలవారీల రూపంలో చిట్‌లను నిర్వహిస్తూ ఉంటుంది. పలువురు ఖాతాదారులు తాము కట్టిన చిట్‌ఫండ్ మొత్తాలకు సంబంధించి గడువు పూర్తయి నెలలు గడుస్తున్నప్పటికీ నిర్వాహకులు చెల్లించాల్సిన మొత్తాలను అందించకుండా కాలయాపన చేస్తున్నారని లబ్బీపేటలోని కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ సంస్థపై నమ్మకంతో తాము చిట్ కట్టామని నెలలు గడుస్తున్నా చెల్లింపులు చేయకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఇదే విషయంపై సంస్థ మేనేజర్‌ను వివరణ కోరగా రెండు రోజుల్లో చెల్లించనున్నట్లుగా చెప్పారు.

వినాయకచవితి వేడుకల్లో గొడవలకు పాల్పడితే చర్యలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: వినాయకచవితి ఉత్సవాల్లో గొడవలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంయుక్త పోలీస్ కమిషనర్ బి.వి.రమణకుమార్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. చవితి ఉత్సవాల సందర్భంగా విగ్రహాలు ఊరేగింపు, నిమజ్జనాల్లో ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా పోలీసు కమిషనర్ గౌతం సవాంగ్ ఆదేశాల మేరకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఊరేగింపులు ఇతర కార్యక్రమాల్లో గొడవలు పడకుండా ఉత్సవ నిర్వాహకులు నిబంధనలను విధిగా పాటించాలని కోరారు. వినాయక చవితి ఊరేగింపు సందర్భంగా కార్మికపురం, సంజీవయ్య కాలనీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారని వీరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనలు పునరావృతం కాకూడదని ఎక్కడైనా పునరావృతం అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవం పేరుతో మద్యం సేవించి గొడవలకు పాల్పడటం, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించటం, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించటం, రంగులు చల్లటం, లౌడ్‌స్పీకర్లను వినియోగించటం, అసభ్యకర నృత్యాలు, బలవంతంగా చందాలు వసూలు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

11 మందిపై కేసులు నమోదు, అరెస్టు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: వినాయకచవితి వేడుకల్లో ఘర్షణ పడ్డ సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కార్మికపురం, సంజీయ్యకాలనీలకు చెందిన ఇరువర్గాలపై సూర్యారావుపేట పోలీసులు కేసులు నమోదు చేశారు. మంగళవారం సాయంత్రం అరండల్‌పేటలోని ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. దీనిపై రెండువర్గాలకు చెందిన వారు ఇచ్చిన పరస్పర ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇరువర్గాల్లోని పుల్లయ్య, మస్తాన్, సాయి, అనిల్, బాబు, అప్పన్న, జితేంద్ర, మోహన్, అశోక్‌కుమార్, లోకేష్, లక్ష్మణ్‌లను అరెస్టు చేశారు.

విజయవాడలో 'ఈనాడు'

✧ ఉదయం 11 గంటలకు గుణదల కర్మెల్‌నగర్‌లోని మడోన్న చెవిటి, మూగ ఉన్నతపాఠశాలలో వెనుకబడిన వర్గాల సంక్షేమ సంఘం ప్రారంభోత్సవ సభ.

✧ సాయంత్రం 4 గంటలకు మొగల్రాజపురంలోని కల్చరల్ సెంటరు ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిలో దక్షిణ కొరియా చిత్రకారిణి జియాంగ్ జా సియో చిత్రకళా ప్రదర్శన ప్రారంభం.

✧ సాయంత్రం 5 గంటలకు మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.వి.ఆర్.కె.ప్రసాద్ శ్రద్ధాంజలి సభ.

- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ **మానస** (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ **డా. ఈటీవి** (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ **యోగమంత్ర** (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ **గెట్‌సెట్‌ఫిట్** (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ **అమృతం** (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ **హెల్దీ & టేస్టీ** – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ **ఆరోగ్యమస్తు** (ఉ.09:00, 10:30, మ.3:00, రా. 09:00)
★ **జీవనరేఖ చైల్డ్ కేర్** - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా. 7:00)
★ **బాడీ మైండ్ & సోల్** - **సుఖ జీవనం** (ఉ.10:00, మ.2:30, రా. 9:30).
★ **విహారి** (మ.12:00, సా.6:30, రా. 10:00)
★ **హెల్దీ డయాబెటిక్** (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **మిస్ 420** (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: **రాధా కల్యాణం** (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: **పోకిరి రాజా** (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **ఖబడ్దార్** (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **బుద్ధిమంతుడు** (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను **రాఘవపూడితో** గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00:** పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబికార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్‌డ్ క్యూసైన్)** – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కోల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC / TTD: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా., 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు, సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ **గోదావరి మొగుడు, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: **జేమ్స్‌బాండ్.**

నగరానికి నీటి మీటర్ల గండం

వ్యతిరేకించిన అధికార, విపక్షాలు

మళ్లీ తెరపైకి 24/7 తాగునీటి పథకం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దాదాపు రూ.600 కోట్లతో 24 గంటల నీటి సరఫరా పథకం అమలు కోసం ప్రభుత్వం చేస్తున్న యత్నానికి నగరపాలక సంస్థ పాలక, విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. పథకాన్ని ప్రయోగాత్మకంగా నగరంలోని మూడు నియోజకవర్గాల్లోని 30 వేల ఇళ్లకు అమలు చేసి అనంతరం విస్తరించాలన్న ప్రభుత్వ అధికారుల ఆలోచనకు కౌన్సిల్లో అన్నిపక్షాల సభ్యులు అడ్డుకున్నారు.

నగర ప్రజలకు 24/7 పథకం కింద నిరంతరాయంగా తాగునీటిని సరఫరా చేయాలన్న ఉద్దేశంతో రూ.111.62 కోట్ల ప్రాథమిక వ్యయంతో తూర్పు, మధ్య, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని 30 వేల ఇళ్లకు ముందస్తుగా నీటి మీటర్లు బిగించడం ద్వారా పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పథకం ప్రయోజనాన్ని అధికార, విపక్షాల సభ్యులకు వివరించేందుకు బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దాదాపు ఏడాదిగా ఈ పథకాన్ని నగరంలో పట్టాలెక్కించే విషయంలో విఫలం అవుతున్న పాలకులు పథకం ప్రయోజనాన్ని మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ కార్యదర్శి కరికలవలవన్, నగరపాలక సంస్థ కమిషనర జె.నివాస్‌ల ద్వారా కార్పొరేటర్లకు వివరించేందుకు యత్నించారు. పథకం ప్రయోజనాలకన్నా, ప్రజల నుంచి వ్యతిరేకతే అధికంగా ఉంటుందని భావించిన అధికార, విపక్షాలు పూర్తిగా వ్యతిరేకించారు. పథకం గురించి కమిషనర్ నివాస్ ద్వారా సభ్యులకు వివరించేందుకు ప్రిన్సిపల్ కార్యదర్శి కరికల వలవన్ యత్నించగా, ఎన్నికల ముందు అటువంటి ప్రయోగాలుచేసి తమను ఇబ్బందుల్లోకి నెట్టొద్దని పాలకపక్షం, శాసన సభ్యుడు జలీల్‌ఖాన్ సైతం తిరస్కరించారు.



పథకం వివరాలు వెల్లడిస్తున్న ఎంఏయూడీ ప్రిన్సిపల్ కార్యదర్శి కరికల వలవన్

పథకం తీరిదీ! పథకం వ్యయంలో కేంద్ర ప్రభుత్వం రూ.22.78 కోట్లు సమకూర్చనుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.14.50 కోట్లు ఇవ్వనుంది. మిగిలిన రూ.74.36 కోట్లను అప్పుగా తీసుకోనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్(యూఐఏఎంఎల్) అనే సంస్థను ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఈ మేరకు తీసుకున్న రుణంతోపాటు, వడ్డీ కలిసి మొత్తం రుణాన్ని 12 ఏళ్లలో తిరిగి చెల్లించేలా పథక రచన చేశారు. ఆపై రుణం భారం నుంచి విముక్తి అయిన తదుపరి వచ్చే ఆదాయంలో నగరపాలక సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి 50:50 నిష్పత్తిలతో పంచుకునేలా నిర్ధరించారు.

దశలవారీగా విస్తరింపు.. ఆ పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించి దశల వారీగా నగరం మొత్తానికి విస్తరించాలని నిర్ణయించారు. ఈమేరకు మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.600 కోట్లుగా నిర్ణయించారు. పథకం అమలు ద్వారా నగర వాసులకు శుద్ధజలాన్ని అందించడం, నీటిలో పొదుపును పాటించేలా చేయడం, వృథాను అరికట్టడం, వ్యయాన్ని నియంత్రించడం, నిరంతరాయంగా ప్రజలకు తాగునీటిని సరఫరా చేయడం, ఆయా పథకం కింద మీటర్లు బిగించడం వంటి ప్రధాన అంశాల ఆధారంగా 24/7 పథకాన్ని తిరిగి తెరపైకి తెచ్చారు. పథకం ప్రయోజనాలను కమిషనర్ ద్వారా సభ్యులకు వివరించారు. ఆ మేరకు కమిషనర్ పవర్‌పాయింట ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆపై ప్రిన్సిపల్ కార్యదర్శి కరికల వలవన్ సైతం పథకం ప్రయోజనాలను సభ్యులకు వివరించారు. సభ్యుల నుంచి మాత్రం పథకంపై పూర్తిగా వ్యతిరేకత వ్యక్తం అయ్యింది. పథకం వివరాలు తెల్సుకున్న అధికారపక్షంలోని సీనియర్ కార్పొరేటర్లు ముప్పా వెంకటేశ్వరావు, జాస్తి సాంబశివరావు, సిద్ధం నాగేంద్రరెడ్డి వంటివారితోపాటు మిగిలిన కార్పొరేటర్లు నెలబండ్ల బాలస్వామి, గుర్రం కనకదుర్గా, దేవినేని అపర్ణ ఇతర సభ్యులతోపాటు, అధికారపక్షం నుంచి పూర్తిగా అభ్యంతరం వ్యక్తమైంది.. మరోవైపు. వైకాపా నుంచి బండి పుణ్యశీల, బీజాన్‌బీ, సీపీఎం నుంచి గాదె ఆదిలక్ష్మి, భాజపా నుంచి ఉత్తంచంద్ బండారీ తదితరులు సైతం ఆయా పక్షాల నుంచి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. నగరాన్ని గోతులు మయంగా మార్చడం మినహా పథకం లక్ష్యం నెరవేరదని వాదించారు. దీంతో మేయర్ కోనేరు శ్రీధర్ సైతం చేతులెత్తేశారు. అధికారులు నిస్సహాయత ప్రదర్శించి సమావేశాన్ని ముగించారు.

వీనులవిందుగా సంగీత కచేరీ



బృందగానం చేస్తున్న విద్యార్థులు

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: లయనాద కళాస్రవంతి ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న సంగీత కార్యక్రమాలు శ్రోతలకు వీనులవిందు చేస్తున్నాయి. బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమాల్లో భాగంగా పారుపల్లి రామకృష్ణయ్య పంతులు సంగీత కళాశాల జూనియర్ విద్యార్థులు ఆలపించిన గీతాలు అలరించాయి. పాహిమాం, పాహిమాం, గోవిందహరి గోవింద, శంకరం, శంకరం వంటి కీర్తనలతో శ్రోతలను రంజింపజేశారు. కె.శశిధర్ తన వీణావాదనంతో అలరించారు. అతనికి తండ్రి, తనయులు కిషోర్, ఆదినారాయణశర్మలు ఘటం, మృదంగంపై సహకరించడం విశేషం. మల్లాది అభిజ్ఞవాణి,ఘంటసాలఅనంతతేజస్విలు,ప్రణీతలు తమగాత్రంతో ఆకట్టుకున్నారు.

బాల కార్మిక చట్టాలపై అవగాహన

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలోని ఉపకలెక్టరు కార్యాలయ ఆవరణలో ఏపీ దుకాణాల సంస్థలు, బాల కార్మిక నిషేధ చట్టం, కనీస వేతనాల అమలు చట్టం, విద్యా హక్కు చట్టంపై ఎన్సీఎల్పీ ఆధ్వర్యంలో బుధవారం తల్లిదండ్రులు, బాల కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సీఎల్పీ పీడీ డి.ఆంజనేయరెడ్డి మొత్తం 55 కేసులపై విచారణ నిర్వహించి, వేతనాలు తక్కువగా ఇచ్చిన వారి నుంచి రూ.1.85 లక్షల పరిహారాన్ని వసూలు చేసి చెక్కుల రూపంలో బాలలకు అందజేశారు. కేసుల విచారణ సందర్భంగా 14 ఏళ్లలోపు వయస్సు ఉన్న 25 మంది బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించేలా ఆంజనేయరెడ్డి చర్యలు తీసుకున్నారు. చైల్డ్‌లైన్ సమన్వయకర్త రమేష్ పాల్గొన్నారు.

8న హిందీలో విద్యార్థులకు పోటీలు

పంజా సెంటర్(చిట్టినగర్), న్యూస్‌టుడే: హిందీలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు హిందీ ప్రేమీ పరిషత్ సంధానకర్త రాంపిళ్ల విజయలక్ష్మి బుధవారం తెలిపారు. సెప్టెంబరు 8వ తేదీ హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వించిపేట మహ్మదాలీపురం నగరపాలక ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 'నవ్యాంధ్రప్రదేశ్ అమరావతి ఏర్పాటుకు కారణాలు, స్వచ్ఛభారత్' అనే అంశాలపై హిందీలో వ్యాసరచన, కబీరు పద్యాలు, హిందీ వ్యాకరణంలో క్విజ్ పోటీలు ఉంటాయని తెలిపారు. విజేతలకు అదే రోజున బహుమతులు అందిస్తామని చెప్పారు. గత ఏడాది 10వ తరగతిలో హిందీ సబ్జెక్టులో నూరు శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు బహుమతులు అందిస్తామని వివరించారు. వివరాలకు 9491755209 చరవాణి నెంబరులో సంప్రదించాలని విజయలక్ష్మి కోరారు.

ఒకటి నుంచి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 క్రీడా జట్ల ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య అండర్-19 ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటి, మూడు తేదీల్లో పలు జిల్లా క్రీడా జట్లను ఎంపిక చేస్తామని ఆ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్‌శేషుబాబు తెలిపారు. ఒకటో తేదీన మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విజయవాడలోని ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాలలో బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక పోటీలు, 3వ తేదీన ఉదయం 9 గంటలకు గాంధీనగర్‌లోని సర్ విజ్జి నగరపాలక సంస్థ స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ జట్ల ఎంపిక, అదే రోజు ఉదయం 10 గంటలకు ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో వెయిట్ లిఫ్టింగ్ జట్లను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. జనవరి ఒకటి, 1999 తర్వాత జన్మించి, ఇంటర్మీడియట్ రెగ్యులర్‌గా చదువుతున్న విద్యార్థులు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఎంపిక సమయంలో పదో తరగతి ఒరిజనల్ మార్కుల జాబితా, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో సంబంధిత తేదీల్లో ఆయా ప్రాంతాల్లో హాజరవ్వాలని ఆయన సూచించారు.

కొలను భారతి సరస్వతీ ఆలయాన్ని పునరుద్ధరించాలి

ప్రసాదంపాడు (విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలోని కొలను భారతి సరస్వతీ ఆలయాన్ని పునరుద్ధరించాలని అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానంద లహరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. బుధవారం ఆయన సీఎం చంద్రబాబును కలిశారు. ఇటీవల తిరుపతిలో నిర్వహించిన శత చండీయాగం పూర్ణాహుతి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా తెలంగాణలోని భాసర సరస్వతీదేవి ఆలయానికి దీటుగా కర్నూలు జిల్లాలోని సరస్వతీ ఆలయాన్ని పునరుద్ధరించి ఆంధ్రప్రదేశ్‌కు సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దాలని కోరినట్లు శివానంద లహరి చెప్పారు. దీనిపై వినతి పత్రం అందించగా... సీఎం సానుకులంగా స్పందించారన్నారు. వీలైనంత త్వరగా తమ వంతు కృషిచేస్తామన్నారని వివరించారు.



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న శివానంద లహరి

కార్పొరేషన్ కబుర్లు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ చీఫ్ ఇంజినీర్ అంకయ్య గురువారం పదవీ విరమణ చేయనుండగా, ఆయన్ని బుధవారం సాయంత్రం మేయర్ కోనేరు శ్రీధర్, ప్రిన్సిపల్ కార్యదర్శి కరికల వలవన్, శాసన సభ్యుడు జలీల్‌ఖాన్ కమిషనర్ జె.నివాస్, ఉపమేయర్ గోగుల రమణారావు తదితరులు సన్మానించారు. ★ నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. చెత్త, వ్యర్థాలు సక్రమంగా తొలగించకపోవడంపై బాధ్యులైన సిబ్బందిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ★ చీఫ్ మెడికల్ అధికారి గోపి నాయక్ సస్పెన్షన్ కారణంగా ఆయన స్థానే ఇంఛార్జి అధికారిగా బాబూ శ్రీనివాస్‌కు అధికారులు బాధ్యతలు అప్పగించారు.

జిల్లా సైనిక సంక్షేమ అధికారుల సమావేశం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ సంచాలకుడు కమెడోర్ ఎంవీఎస్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల సైనిక సంక్షేమ అధికారుల సమావేశం నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారులంతా తమతమ జిల్లాకు సంబంధించిన మాజీ సైనికులు, వారి వితంతువుల వివరాలు, వారి కార్యాలయాల ద్వారా వారికి అందజేస్తున్న సహాయ సహకారాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రత్యేక నిధి(స్పెషల్ ఫండ్) నుంచి మాజీ సైనికులు, వారి వితంతువులకు అందించే రాయితీలకు సంబంధించి కొంత వెసులుబాటు కల్పించి త్వరితగతిన అందించేందుకు తగు సూచనలు చేశారు. సమావేశంలో సహాయ సంచాలకురాలు టి.స్వర్ణకుమారి, పలు జిల్లాల సైనిక సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

నేడు నారా భువనేశ్వరి కొమరవోలుకు రాక

పామర్రు, న్యూస్‌టుడే : పామర్రు మండలంలోని కొమరవోలులో నిర్మించిన 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని గురువారం సాయంత్రం దత్తత స్వీకర్త నారా భువనేశ్వరి ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కల్పన పేర్కొన్నారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు, దేవినేని ఉమామహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, నారా లోకేష్, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, ఎమ్మెల్సీలు వై.వి.బి.రాజేంద్రప్రసాద్, బుద్దా వెంకన్న తదితరులు పాల్గొంటారన్నారు. తెదేపా అభిమానులు, కార్యకర్తలు కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

నిత్యావసర సరకులు దారి మళ్లిస్తే చర్యలు

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నిత్యావసర సరకులను అక్రమంగా నిల్వ చేసినా, దారి మళ్లించినా సదరు వ్యక్తులపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఇలాంటి వారిపై 6-ఎ తదితర కేసులను నమోదు చేయాలని జేసీ గంధం చంద్రుడు ఆదేశించారు. నగరంలోని ఉపకలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ, మార్కెటింగు, తూనికలు, కొలతలు తదితర శాఖల అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో తూనికలు, కొలతల శాఖ అధికారులపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తూనికలు కొలతల విషయమై తగిన విధంగా కేసులు నమోదు కావడం లేదన్నారు. సెప్టెంబరు 8 నాటికి వాస్తవ లబ్దిదారులు అందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. ఒకరి పేరున ఉన్న గ్యాస్ కనెక్షన్ను వేరొకరు వినియోగిస్తున్న సందర్భంలో వాస్తవ స్థితిగతుల ఆధారంగా చర్యలు ఉండాలన్నారు. డీఎస్ఓ జి.నాగేశ్వరరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజరు వరకుమార్, డివిజనల్ ఎ.ఎస్.ఒ. కోమలిపద్మ పాల్గొన్నారు.

రైతుబజార్లలో సీసీ కెమెరాలు

జిల్లాలోని రైతుబజార్లలో సీసీ కెమెరాలను, కంప్యూటర్లను వెంటనే ఏర్పాటు చేయాలని .జేసీ సూచించారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో రైతుబజార్ల ఎస్టేట్ అధికారులు, మార్కెటింగు శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జేసీ మాట్లాడుతూ జిల్లాలోని రైతుబజార్లలో మొత్తం 1638 దుకాణాలు ఉండగా, వీటిలో ఖాళీగా ఉన్న దుకాణాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. సమావేశంలో ఏడీఎం రాజాబాబు తదితరులు పాల్గొన్నారు. భూపరిపాలన ప్రధాన కమిషనర్ అనిల్‌చంద్రపునేఠా గృహ నిర్మాణాలు, భూసేకరణ చెల్లింపులు, భూముల సర్వే తదితర అంశాలపై బుధవారం దూర, దృశ్య శ్రవణ సదస్సు (వీసీ) నిర్వహించారు. నగరంలోని కలెక్టరు విడిది కార్యాలయం నుంచి జేసీ చంద్రుడు వీసీలో పాల్గొన్నారు. వీసీలో డీఆర్వో వేణుగోపాలరెడ్డి, ఆర్డీఓ హరీష్, సర్వే విభాగ ఏడీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ చంద్రుడు

Junior Inter STUDY PLAN

Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net